ప్రజాశక్తి

బుధవారం 22 ఫిబ్రవరి 2023 8 పేజీలు

ప్రకాశం

బాపట్ల

పకడ్బందీగా ఇంటర్ పరీక్షలు

బాపట్ల ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ఇన్‌ఛార్జి కలెక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

జిల్లాలో మార్చి 15 నుండి జరగనున్న ఇంటర్మీడియట్ పరీక్షలు పగడ్బందీగా నిర్వహించడానికి చర్యలు తీసుకోవాలని ఇన్‌ఛార్జ్ జిల్లా కలెక్టర్ కె.శ్రీనివాసులు అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టరేట్ లోని ఆయన ఛాంబర్ లో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించడానికి తీసుకోవలసిన చర్యల పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్‌ఛార్జ్ కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మార్చి 15వ తేది నుండి ఏప్రిల్ 3 వ తేదీ వరకు ఇంటర్మీడియట్ పరీక్షలు ఉదయం 9 గంటల నుండి మధ్యాన్నం 12 గంటల వరకు పరిక్షలు జరుగుతాయన్నారు. ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం పరీక్షలకు 8,759 మంది, రెండవ సంవత్సరం పరీక్షలకు 10,474 మంది విద్యార్థులు, మొత్తం 19,223 మంది హాజరు కానున్నారన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వాహణకు 34 పరీక్షా కేంద్రాలను ఏర్పాటు చేశామన్నారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు నిర్వహించే కేంద్రాల్లో అంతరాయం లేకుండా విద్యుత్ సరఫరా చేయాలని విద్యుత్ శాఖ అధికారులను ఆయన ఆదేశించారు. పరీక్షా కేంద్రాల వద్ద విద్యార్థులకు అనారోగ్య సౌకర్యాలు తలెత్తకుండా మెడికల్ క్యాంప్‌లు ఏర్పాటు చేయాలని వైద్య, ఆరోగ్య శాఖ అధికారులకు సూచించారు. జిల్లాలో ఇంటర్మీడియట్ పరీక్షలు జరిగే ప్రాంతాల్లో ఆర్.టి.సి బస్ సౌకర్యం కల్పించాలని రవాణా శాఖ అధికారులకు చెప్పారు. సమావేశంలో జిల్లా ఒకేషల్ ఎడ్యుకేషన్ ఆఫీసర్ అంజనేయులు, జిల్లా పంచాయతీ అధికారి శంకర్ నాయక్, జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ విజయమ్మ పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖరారు దిశగా..

- ఉమ్మడి ప్రకాశంలో పోటీపై స్పష్టత ఇస్తున్న అధిష్టానాలు
- సిట్టింగుల్లో ఎక్కువ శాతం మందికి మళ్లీ టిక్కెట్లకు అవకాశం
- కొన్ని స్థానాల్లో టిక్కెట్ కోసం పోటీపడుతున్న బలమైన నేతలు

ప్రజాశక్తి-ఒంగోలు బ్యూరో

ఒక వైపు ఎమ్మెల్సీ ఎన్నికలపై దృష్టి సారిస్తూనే అసెంబ్లీ ఎన్నికలకు అభ్యర్థుల ఖరారు దిశగా పార్టీలు పావులు కదుపుతున్నాయి. ఇప్పుడు జరిగే ఎమ్మెల్సీ ఎన్నికలు ప్రధాన పార్టీలకు సవాలుగా మారాయి. మూడు దఫాలుగా పిడిఎఫ్ కూటమికే ఈ స్థానాలు దక్కాయి. ఈ సారి జరిగే ఎన్నికలు రానున్న అసెంబ్లీ ఎన్నికలకూ కీలకంగా మారాయి. అందుకే వైసిపి, తెలుగుదేశం పార్టీల నుంచి పోటీలో ఉన్న అభ్యర్థుల కోసం పార్టీలు అన్ని రకాలుగా వ్యవహారాలు నడుపుతున్నాయి. ఇక అసెంబ్లీ ఎన్నికలపైనా ఇప్పటి నుంచే దృష్టి సారించే పనిలో ఉన్నారు. ఉమ్మడి ప్రకాశం జిల్లాలో వైసిపి అభ్యర్థుల విషయంలో ఉన్న ఆటంకాలను తొలగించుకుంటూ పోటీదారులకు అధిష్టానం స్పష్టత ఇస్తోంది. ఇటీవల జరిగిన అనేక పరిణామాలు అందుకు అద్దం పడుతున్నాయి.

చీరాల నుంచి కరణం వెంకటేష్‌కు టిక్కెట్టు ఖరారైంది. ఇక్కడ నిన్నామొన్నటి వరకూ ఆశల్లో ఉన్న పోతుల సునీతకు మళ్లీ ఎమ్మెల్సీ ఇచ్చారు. ఇరువురినీ పిలిచి సిఎం జగన్ క్లారిటీ ఇచ్చారు. చీరాల్లో పోటీచేసే కరణం వెంకటేష్‌కు సహకరించి గెలుపునకు కృషి చేయాలని సూచించారు. దీంతో ఇక్కడ ఉన్న సందిగ్ధత పూర్తిగా వీడింది. పర్చూరు విషయానికి వస్తే ఆమంచి కృష్ణమోహన్‌ను పోటీ చేయించాలనే అధిష్టాన నిర్ణయం సానుకూలంగా జరిగింది. ఆయన అక్కడ ఇన్‌ఛార్జిగా బాధ్యతలు చేపట్టి పార్టీ కార్యక్రమాల్లో ఉన్నారు. అద్దంకిలోనూ బాచిన కృష్ణచైతన్యకు అన్ని రకాలుగా అడ్డంకులు తొలగిపోయాయి. ఆయన అక్కడ పోటీకి సన్నాహాల్లో ఉన్నారు. ఒంగోలులో మాజీ మంత్రి బాలినేని శ్రీనివాసరెడ్డి, వైపాలెంలో మంత్రి ఆదిమూలపు సురేష్ తిరిగి పోటీ చేయనున్నారు. కందుకూరు నుంచి కూడా సిట్టింగు ఎమ్మెల్యే, మాజీ మంత్రి మానుగుంట మహీధర్‌రెడ్డి తప్ప మరొకరు అక్కడ లేరు. దీంతో ఆయనకు టిక్కెట్టుపై ఎటువంటి ఆందోళన లేదు. కనిగిరి టిక్కెట్టు ఎమ్మెల్యే బుర్రాకే దక్కుతుందనే చర్చ ఉన్నప్పటికీ ఆయనకు వ్యతిరేకంగా ఓ సామాజికవర్గం అసమ్మతిగా మారింది. దీన్ని ఎలా అధిగమించాలనేదే బుర్రాకు సమస్యగా మారింది. గిద్దలూరు, సంతనూతలపాడు, కొండపి, దర్శి నియోజకవర్గాల్లోనూ గ్రూపుల పోరు కొనసాగుతోంది. ఇక్కడ ఇంకా స్పష్టతకు రాలేని పరిస్థితి నడుస్తోంది. దర్శిలో మద్దిశెట్టి వేణుగోపాల్‌కు పోటీగా ఇద్దరు ప్రయత్నాల్లో ఉన్న సంగతి తెలిసిందే. మాజీ ఎమ్మెల్యే బూచేపల్లిశివప్రసాద్‌రెడ్డి గట్టిగా ఆశలు పెట్టుకున్నారు. తన గ్రూపును కాపాడుకుంటూ టిక్కెట్టు కోసం ప్రయత్నాల్లో ఉన్నారు. మరో వైపు మాజీ మంత్రి శిద్దా రాఘవరావు కుటుంబం కూడా టిక్కెట్టు ఇస్తే పోటీకి సిద్ధంగా ఉంది.సిఎం జగన్ నిర్ణయం మేరకు ముందుకు పోవాలనే ఆలోచనలో ఉన్నారు. ఇక్కడ ఆఖరు నిమిషం వరకూ ఉత్కంఠ తప్పేలా లేదు. సంతనూతలపాడులో ద్వితీయశ్రేణి నేతల నుంచి ఎమ్మెల్యే సుధాకర్‌బాబుకు సమస్య ఉంది. ఇక్కడ ప్రస్తుతం సర్దుబాటు జరుగుతోంది. ఆయనపైనా మిశ్రమ స్పందన వస్తోంది. కొండపిలో రెండు గ్రూపుల నడుమ పోరు నడుస్తూనే ఉంది. ఇక్కడా పార్టీలో సమన్వయం కొరవడింది. ఇన్‌ఛార్జి అశోక్‌బాబు పోటీకి సన్నాహాల్లో ఉన్నారు. మార్కాపురంలో ఎమ్మెల్యే నాగార్జునరెడ్డికి పోటీగా పార్టీ అధ్యక్షుడు జంకే వెంకటరెడ్డి, మరో నాయకుడు పెద్దిరెడ్డి సూర్యప్రకాశ్‌రెడ్డి టిక్కెట్టు ఆశిస్తున్నారు. ఇక్కడా ఎమ్మెల్యేకు బలమైన నేతల నుంచి పోటీ తప్పడం లేదు. ఇక తెలుగుదేశం విషయానికి వస్తే చాలా స్థానాల్లో అభ్యర్థులు ఖరారయ్యారు. దర్శి మినహా అన్నిచోట్లా ఇప్పుడున్న ఎమ్మెల్యేలు, ఇన్‌ఛార్జిలకే టిక్కెట్ దాదాపుగా ఖరారైనట్లే. పోటీకి సిద్ధంగానే ఉన్నారు. జనసేనతో పొత్తు ఉంటే ఏఏ స్థానాల్లో వారికి కేటాయించాలనే చర్చ కూడా సాగుతోంది. అక్కడున్న తెలుగుదేశం ఇన్‌ఛార్జిలకు ప్రత్యామ్నాయం ఏమిటనేదీ ఆలోచిస్తున్నారు. ఏదేమైనా రెండు పార్టీల్లో ▶ 2లో

గంజాయి అక్రమ రవాణా చేస్తున్న అంతర్రాష్ట్ర ముఠా అరెస్టు

- రూ.4.41 లక్షల విలువైన 98 కిలోల గంజాయి స్వాధీనం
- ఎస్‌పి వకుల్‌జిందాల్ వెల్లడి

గంజాయిని పరిశీలిస్తున్న ఎస్‌పి వకుల్‌జిందాల్

ప్రజాశక్తి -బాపట్ల జిల్లా

బాపట్ల జిల్లా, మార్టూరు పోలీస్‌స్టేషన్ పరిధిలోని బొల్లాపల్లి టోల్‌ప్లాజా వద్ద కారులో అక్రమంగా తరలిస్తున్న గంజాయిని, కారును స్వాధీనం చేసుకొని.. నిందితులను అరెస్టు చేసినట్లు ఎస్‌పి వకుల్‌జిందాల్ తెలిపారు. జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక చర్యలు చేపట్టిన నేపథ్యంలో మార్టూరు సిఐ థెరిసా ఫిరోజ్, మార్టూరు ఎస్ఐ కమలాకర్ సిబ్బందితో ప్రత్యేక బందంగా చేస్తున్న తనిఖీల్లో ఈ గంజాయి పట్టుబడినట్లు ఎస్‌పి చెప్పారు. జిల్లా పోలీసు కార్యాలయంలో మంగళవారం జరిగిన సమావేశంలో వివరాలు వెల్లడించారు. మార్టూరు సిఐ, ఇన్‌ఛార్జి తహశీల్దార్ల సమక్షంలో జాతీయ రహదారిపై వాహనాలు తనిఖీ చేస్తున్న సమయంలో ఇండిగో కారులో ఉన్నవారు పోలీసులను చూసి.. వారి కారును వెనక్కి తిప్పుకోవడానికి ప్రయత్నించడంతో గమనించిన సిఐ వారి సిబ్బందితో కారును ఆపి పరిశీలించారు. అందులో 98 కేజీల గంజాయి 49 ప్యాకెట్లు కారు డిక్కీలో ఉండటం గమనించి.. దానిని మధ్యవర్తులు సమక్షంలో స్వాధీనం చేసుకున్నారు. గంజాయి తరలిస్తున్న కేరళకు చెందిన పుదియపురైల్ సమ్మద్, అల్లూరి సీతారామరాజు జిల్లాకు చెందిన అత్తిలి ప్రభాకరరావు, అనకాపల్లి జిల్లాకు చెందిన బొండాడ కోదండరాముడును అరెస్టు చేశారు. ఈ కేసులో ముద్దాయిలుగా ఉన్న కేరళకు చెందిన అశోక్, చమ్ములను అరెస్టు చేయాల్సి ఉందన్నారు. కేసు దర్యాప్తు, నిందితులను అరెస్టు చేయడంలో వారి వద్ద నుండి పెద్ద మొత్తంలో గంజాయిని స్వాధీనం చేసుకోవటంలో ప్రతిభ కనపరిచిన బాపట్ల డిఎస్‌పి ఏ.శ్రీనివాసరావు, మార్టూరు సిఐ యస్.కె.ఫిరోజ్, మార్టూరు ఎస్ఐ కమలాకర్, హెడ్ కానిస్టేబుల్ పి.వి.సుబ్బారావు, యు.కోటేశ్వరరావు, పి.ఆంజనేయులు, పోలీసు సిబ్బందిని ఎస్పీ వకుల్ జిందాల్ రివార్డులు ఇచ్చి.. ప్రత్యేకంగా అభినందించారు. సమావేశంలో జిల్లా అడిషనల్ ఎస్పీ పి.మహేష్, బాపట్ల డి.ఎస్.పి ఏ.శ్రీనివాసరావు, మార్టూరు సి.ఐ. యస్.కె.ఫిరోజ్, మార్టూరు యస్.ఐ కమలాకర్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు 'తవనం'

- పాలేరుగా పనిచేసి.. ప్రజానాయకునిగా ఎదిగిన చెంచయ్య
- నేడు ఆయన తొమ్మిదో వర్థంతి

▲ 8లో

ఎమ్మెల్సీ ఎన్నికలకు సామగ్రిని సిద్ధం చేస్తున్నాం..

ఆర్‌ఒకు వివరించిన జేసీ అభిషిక్త్ కిషోర్

జేసీ అభిషిక్త్ కిషోర్

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

ఉపాధ్యాయ, పట్టభద్రుల నియోజకవర్గాలకు సంబంధించిన శాసనమండలి ఎన్నికల నిర్వహణకు అవసరమైన సామగ్రిని, యంత్రాంగాన్ని సిద్ధం చేస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ ఎం.అభిషిక్త్ కిషోర్ తెలిపారు. తూర్పు రాయలసీమ నియోజకవర్గానికి జరిగే ఎన్నికల ప్రక్రియకు సంబంధించి రిటర్నింగ్ అధికారి, చిత్తూరు కలెక్టర్ ఎం.హరినారాయణన్ మంగళవారం సంబంధిత జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. భద్రతా ఏర్పాట్లు, నాణ్యమైన బ్యాలెట్ బాక్స్ వినియోగం, పోలింగ్ సిబ్బంది ఎంపిక, తదితర అంశాలపై ఆయన సమీక్షించారు. ఈ సందర్భంగా జేసీ జిల్లాలో పరిస్థితిని, అధికార యంత్రాంగాన్ని సన్నద్ధం చేస్తున్న తీరును వివరించారు. ఎన్నికల ప్రక్రియకు సంబంధించి సీనియర్ అధికారులను నోడల్ ఆఫీసర్లుగా నియమించామన్నారు. పోలింగ్ విధులలో పాల్గొనే సిబ్బందికి తగిన శిక్షణ ఇవ్వడంపైనా దష్టి పెట్టామన్నారు. బ్యాలెట్ బాక్స్‌లు పూర్తిస్థాయిలో అందుబాటులో ఉన్నాయన్నారు. అనంతరం ఈ విషయాలపైన జిల్లాస్థాయి అధికారులతోనూ జేసీ ప్రత్యేకంగా చర్చించి పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. కార్యక్రమంలో డిఆర్‌ఒ బి.చినఓబులేసు, ఆర్డీవోలు విశ్వేశ్వరరావు, సందీప్ కుమార్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సరళావందనం, గ్లోరియా, ఉమాదేవి, శ్రీదేవి, జడ్పీ సిఇఒ బి.జాలిరెడ్డి, సిపిఒ డి. వెంకటేశ్వర్లు, ఎన్ఐసి అధికారి వెంకటసుబ్బయ్య పాల్గొన్నారు.

అసత్య ప్రచారాలు చేస్తే ఊరుకునేది లేదు

వరికూటి అశోక్‌బాబుకు వైసిపి నాయకుల హెచ్చరిక

ప్రజాశక్తి - కొండపి

వైసిపి కొండపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి వరికూటి అశోక్‌బాబు తమపై అసత్య ప్రచారాలు చేస్తే ఉరుకునేది లేదని వైసిపి నాయకులు, కార్యకర్తలు హెచ్చరించారు. స్థానిక కామేపల్లి రోడ్డులో వైసిపి కార్యాలయంలో కొండపి సొసైటీ అధ్యక్షుడు బొక్కిసం ఉపేంద్రచౌదరి ఆధ్వర్యంలో ఆరు మండలాల నాయకులు మంగళవారం విలేకర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఈనెల 17న ఎమ్మెల్యే స్వామి కొండపిలో సైకో పోవాలంటే సైకిల్ రావాలని అనే కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. ఆ సమయంలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డిపై ఎమ్మెల్యే అసత్య ప్రచారాలు చేసినటు పేర్కొన్నారు. అయితే అశోక్‌బాబు ఈ విషయాన్ని ఖండించలేదని తెలిపారు. ఈనెల 19న జరుగుమల్లి మండలంలో నిర్వహించిన గృహ సారధులు,

విలేకర్ల సమావేశంలో మాట్లాడుతున్న వైసిపి నాయకులు

సచివాలయ కన్వీనర్లు మీటింగ్‌లో ఎమ్మెల్యే స్వామిపై ఆరోపణలు చేయలేదని తెలిపారు. పార్టీ ఆవిర్భావం నుంచి వైసిపిలోఉన్న సీనియర్ నాయకులు, కార్యకర్తలపై ఆరోపణలు చేసినట్లు తెలిపారు. ఎమ్మెల్యే స్వామి, దామచర్ల సత్య వద్ద తాము డబ్బులు తీసుకొని ప్రెస్‌మీట్లు పెడుతున్నట్లు అశోక్‌బాబు ఆరోపణలు చేసినట్లు తెలిపారు. 2019 ఎన్నికల్లో పార్టీకి వెన్నుపోటు పొడిచి ఎమ్మెల్యే స్వామి గెలుపుకు కృషి చేసింది నువ్వు కాదా అని అశోక్‌బాబును ప్రశ్నించారు. టిడిపి నాయకుల దగ్గర డబ్బులు తీసుకొనే అలవాటు తమకు లేదని తెలిపారు. అశోక్ బాబు టిడిపి వాళ్ల దగ్గర డబ్బులు తీసుకొని తమపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని వారు ఆరోపించారు.

మార్చిలోపు అశోక్‌బాబును తొలగించకపోతే పాదయాత్ర చేస్తాం

మార్చి ఆఖరిలోపు కొండపి నియోజకవర్గ ఇన్‌చార్జి అశోక్‌బాబుని మార్చకపోతే ఏప్రిల్‌లో కొండపి నుంచి తాడేపల్లి వరకూ పాదయాత్ర చేపతామని వైసిపి నాయకులు తెలిపారు. 25వేల మందితో పాదయాత్ర చేపడతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కమ్మ కార్పొరేషన్ డైరెక్టర్ బి.అరుణమ్మ, రాష్ట్ర యాదవ మహాసభ అధ్యక్షుడు బి.రామారావు, ఆరు మండలాల సర్పంచులు, జడ్‌పిటిసిలు, ఎంపిపిలు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

అభ్యర్థుల ఖరారు దిశగా..

(మొదటిపేజీ తరువాయి)

ఎన్నికల దిశగానే అడుగులు కనిపిస్తున్నాయి. నిత్యం ఏదో తరహా కార్యక్రమాలతో గ్రామాల్లో తిరుగుతున్నారు. గడపగడపకూ కార్యక్రమం ఇప్పుడు పెద్దగా లేదు. ఎమ్మెల్సీ ఎన్నికలు రావడంతో దాదాపుగా ఆగిపోయింది. తెలుగుదేశం నేతలు మాత్రం ఇదేం ఖర్మ అనే కార్యక్రమాన్ని కొనసాగిస్తూ ప్రభుత్వంపై విమర్శల దాడి కొనసాగిస్తున్నారు. ఎమ్మెల్సీ ఎన్నికల అనంతరం రెండు పార్టీల్లోనూ ఎన్నికల వేడి మరింత పెరగనుంది.

ప్రజలకు అవగాహన కల్పించాలి

దొనకొండ : ప్రత్యేక పారిశుధ్యంపై ప్రజలకు అవగాహన కల్పించాలని జిల్లా పంచాయతీ అధికారి జివి. నారాయణరెడ్డి తెలిపారు. దొనకొండ గ్రామ పంచాయతీలో సర్పంచి గ్రేస్ దేవానంద్ ఆధ్వర్యంలో మంగళవారం ప్రత్యేక పారిశుధ్యం, డ్రై డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా నారాయణ మాట్లాడుతూ ప్రజల తమ నివాసాల వద్ద మురుగు నీటి నిల్వలు లేకుండా చేయడం ద్వారా దోమలను నివారించ వచ్చని తెలిపారు. సీజనల్ వ్యాధులను నిర్మూలించేందుకు ప్రత్యేక పారిశుధ్యం, డ్రై డే కార్యక్రమాలు ఎంతగానో దోహాద పడతాయన్నారు. అనంతరం ఇంటింటికీ తిరిగి నీటి తొట్లు శుభ్రం చేయించారు. చెత్త నుంచి సంపద తయారీ కేంద్రాన్ని వినియోగంలోకి తీసుకు రావాలని, రోడ్లు వెంట, వీధులలో చెత్తను ఎప్పటికప్పుడు తొలగించాలని కార్యదర్శి పి.కృష్ణమూర్తికి సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కొంగలేటి గ్రేస్ దేవానంద్, ఉప సర్పంచి పఠాన్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపిడిఒ వి.వసంతరావు నాయక్, మండల విస్తరణాధికారి ఎస్.డేవిడ్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ప్రాంతీయ సంచాలకులు శ్రీనివాసరావు

వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో సమీక్ష

దర్శి : దర్శి నగర పంచాయితీ పరిధిలో జగనన్న భూ సంరక్షణ పథకం క్రింద 16ఎ నమోదు ప్రక్రియ సంబంధిత అధికారులు వివరాలు తెలుసుకుని త్వరతిగతిన పూర్తి చేయాలని గుంటూరు ప్రాంతీయ సంచాలకులు మరియు అప్పిలేట్ కమిషనర్ గొట్టిపాటి శ్రీనివాసరావు తెలిపారు. దర్శి నగరపంచాయతీ కార్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వార్డు ప్లానింగ్ సెక్రటరీలతో నగర పంచాయతీ కమిషనర్ మహేష్ అధ్యక్షతన సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ క్లాప్ ప్రోగ్రామ్‌కు సంబంధించిన హౌస్‌ఓల్డ్‌నకు ఆస్తిపన్ను కట్టని వారికి రూ.100కు 2.00 రూపాయలు వంతున వడ్డీ పడుతున్న విషయం గురించి కార్యదర్శులు ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో టౌన్‌ప్లానింగ్ అధికారి. వేణు పాల్గొన్నారు.

విశ్రాంత ఉద్యోగుల సంఘం ఎన్నికలకు నోటిఫికేషన్ విడుల

మార్కాపురం రూరల్ : రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం మార్కాపురం యూనిట్ ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైనట్లు ప్రస్తుత అధ్యక్షుడు బాల సుబ్బారావు మంగళవారం తెలిపారు. ఈనెల 27న ఉదయం 10 గంటల నుంచి 12 గంటల వరకు నామినేషన్ కార్యక్రమం ఉంటుదని తెలిపారు. మార్కాపురం యూనిట్ పరిధిలోని పెన్షనర్లు అందరూ ఎన్నికల కార్యక్రమంలో పాల్గొనాలని ఆయన కోరారు. ఎన్నికల అధికారిగా రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు టిహెచ్. సుబ్బారావు, సహాయ ఎన్నికల అధికారిగా వైపాలెంకు చెందిన ఎం. భాస్కర్ రెడ్డి, ఎన్నికల పరిశీలకులుగా జిల్లా అధ్యక్షుడు సామాల విస్పరూపాచారిని నియమిస్తూ నోటిఫికేషన్ విడుదల చేసినట్లు ఆయన తెలిపారు.

సర్వేలను త్వరగా పూర్తి చేయాలి : కమిషనర్

ప్రజాశక్తి - ఒంగోలు సబర్బన్

ప్రభుత్వం చేపడుతున్న వివిధ సర్వేలను త్వరగా పూర్తి చేయాలని సచివాలయ సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ ఎం. వెంకటేశ్వం రావు ఆదేశించారు. నగరంలోని కేశవరాజు కుంట సచివాలయాన్ని మంగళ వారం సందర్శించారు. జగనన్న భూ హక్కు, భూ రక్ష పథకంలో భాగంగా సచివాలయ పరిధిలో జరుగుతున్న రీ సర్వే గురించి ఆయన సమీక్షించారు. సచివాలయం పరిధిలోని అన్నీ గృహాలను రీ సర్వే చేయాలని సూచించారు. పిఎం జెఎవై సర్వే పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పిఎం జెఎవై ద్వారా కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న బీమా గురించి ప్రజలకు వివరించాలని చెప్పారు. సర్వేలలో ఏమైనా ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకు రావాలని సూచించారు. కమిషనర్ సచివాలయ సందర్శన సమయంలో సచివాలయ ప్లానింగ్ సెక్రటరీ విధులకు గైర్హాజరు కావడాన్ని కమిషనర్ గుర్తించారు. సంబంధిత ప్లానింగ్ సెక్రటరీపై ఆగ్రహం వ్యక్తం చేశారు. సచివాలయ సిబ్బంది ఎవరూ తమ అనుమతి లేకుండా సెలవులు పెట్టరాదని కమిషనర్ ఈ సందర్భంగా సిబ్బందికి సూచించారు. క్లీన్ ఆంధ్రప్రదేశ్ కార్యక్రమంలో భాగంగా ప్రజల నుంచి వసూలు చేస్తున్న యూజర్ ఛార్జీల గురించి వాలంటీర్లతో కమిషనర్ చర్చించారు. 2022-23 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఇంటిపన్ను, నీటి పన్నులను త్వరగా వసూలు చేయాలని సూచించారు. దీర్ఘకాలికంగా పన్ను బకాయిలు ఉన్న వారికి రెడ్ నోటీసులు జారీ చేయాలని రెవెన్యూ సిబ్బందికి సూచించారు. కమిషనర్ వెంట రెండో డివిజన్ కార్పొరేటర్ తెల్లపల్లి ధనలక్ష్మీ, అసిస్టెంట్ సిటీ ప్లానర్ కె.వెంకటేశ్వర్లు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ మనోహర్ రెడ్డి, డిఇఇ రఘురాం, ఎఇ సాయిరాం, శానిటరీ ఇన్‌స్పెక్టర్ వెంకటేశ్వర్లు, సచివాలయ సిబ్బంది ఉన్నారు.

సచివాలయ సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్

పారిశుధ్య పనులు పరిశీలన

కేశవరాజుకుంట సచివాలయం పరిధిలో నిర్వహిస్తున్న ప్రత్యేక పారిశుధ్య పనులను కమిషనర్ వెంకటేశ్వరరావు పరిశీలించారు.రోడ్లు, కాలువల శుభ్రత గురించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ప్రతి రోజూ ప్రతి ఇంటి నుంచి చెత్త సేకరణ చేయాలని సిబ్బందిని ఆదేశించారు. తడి, పొడి, హానికార చెత్తను వేరు చేసి మున్సిపాలిటీ బండికి అందించేలా ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు.

ముళ్ల కంచె తొలగింపు

యర్రగొండపాలెం : యర్రగొండపాలెం పంచాయతీ పరిధిలోని వీరాయిపాలెం గ్రామం నుంచి యర్రగొండపాలెం వచ్చే రహదారిలో ముళ్ల కంచె దట్టంగా పెరిగింది. దీంతో వాహనాలు ఎదురెదురు పడినప్పుడు ముళ్ల చెట్లు తగిలి వాహనదారులకు గాయాలవు తున్నాయి. దీంతో గ్రామస్తులు చందాలు వేసుకొని రోడ్డుకు ఇరువైపులా ఉన్న ముళ్ల కంచెను తొలగించుకున్నారు.

ప్రభుత్వ విధానాలతో విద్యార్థులు

చదువుకు దూరం : యుటిఎఫ్

ప్రజాశక్తి నాగులుప్పలపాడు

ప్రభుత్వం అమలు చేస్తున్న విధానాలతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే ప్రమాదం ఉందని యుటిఎఫ్ జిల్లా ప్రదాన కార్యదర్శి ఎస్.రవి తెలిపారు. యుటిఎఫ్ మండల సర్వసభ్య సమావేశం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ రాష్ట్రంలో విద్యాశాఖ పరిస్థితి నానాటికీ దిగజారి పోతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం నూతన విధానాలతో ప్రాథమిక ,ఉన్నత పాఠశాలలను మూసివేసే దిశగా అడుగులు వేస్తుందని ఆరో పించారు. రాష్ట్ర ప్రభుత్వ విధానాలకు అడ్డుకట్ట వేసేందుకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను

మాలకొండయ్య,

ఆంజనేయులు

గెలిపించుకోవాలన్నారు.

నూతన కమిటీ ఎన్నిక

ముటిఎఫ్ మండల అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులుగా ఎ.మాలకొండయ్య, బొజ్జా ఆంజనేయులు, గౌరవా ధ్యక్షుడిగా గుండ్లాపల్లి సూర్య నారా యణ ,సహాధ్యక్షుడిగా అచ్చుకోలు శ్రీనివాసరావు, మహిళా కార్యదర్శిగా ఎస్.పద్మావతి, కోశాధి కారిగా పి. చంద్రశేఖర్ ఏకగ్రంగా ఎన్నికయ్యారు.

నెల్లూరు 4వ అడిషనల్ జిల్లా జడ్జి వారికోర్టులో
ఓ.ఎస్.నెం.37 /2020
Between
కొమ్మన గౌరి రంగనాయకి కుమారి, మరియు ఇతరులు .... **వాదులు**
Vs
దండే శ్రీహరిప్రసాద్,మరియు ఇతరులు
....**ప్రతివాదులు**
5వ ప్రతివాదికి దావా నోటీసు
5) కొడాలి శిల్ప W/o వెంకట నాగ ఫణీంద్రబాబు పేర్నమిట్ట గ్రామము, ఒంగోలు దగ్గర, ప్రకాశం జిల్లా అనువారికి,
పై వాదులు ఆస్తి విభజనకొరకు దావా దాఖలు చేయగా శ్రీకోర్టువారు 5వ ప్రతివాది అగు మీకుదావా నోటీసు నిమిత్తం **తే.24-02-2023 దికి** వాయిదా వేసియున్నారు. కావున మీరు ఆదినము పగలు 10.30 గంటలకు శ్రీకోర్టువారి ఎదుట హాజరై, మీకుగల ఆక్షేపణలు తెలుపుకొనవలెను.లేనియెడల మీపరోక్ష మందు ఎక్స్‌పార్టిగా తీర్మానించబడును.
వాయిదా తేది : 24-02-2023
(శ్రీకోర్టువారి ఉత్తర్వుల మేరకు)
సయ్యద్ కలీమ్ అహమద్ రోజ్‌దార్
వాదుల తరుపు అడ్వకేట్,
కో-ఆపరేటివ్‌కాలని,
కో-ఆపరేటివ్ ఆఫీసు ఎదుట,కావలి.
సెల్ : **9885511019.**

మహారాజు శ్రీ సీనియర్ సివిల్ జడ్జి పర్చూరు కోర్టులో
EP No:26/2018
In
OS No:57/2009
Between:
M/S MARGADARSI CHIT FUND PVT LTD, CHIRALA Rep by its Branch Manager ....D.H.R
And
PAGADAM. BUSHI REDDY & Others ...JDR
పై నెంబర్ కేసులో 4వ జె.డి.ఆర్ అయినా పగడాల సుబ్బారావు S/o కోటేశ్వర రావు తాలూకు ఈ దిగువ షెడ్యూల్ దాఖలా స్థిరాస్థిని ది: 09-03-2023 వ తేదిన ఉదయం 10:30 నిమిషాములకు పైకోర్టు లో బహిరంగ వేలం జరుగును. కావలిసిన వారు సదరు కోర్టు వారి షరతులుకు లోబడి పాట పాడుకొనవచ్చును. సదరు వేలం ఆస్తి సిండికేట్ బ్యాంకు స్వర్ణ వారికి తాకట్టు పెట్టబడి వున్నది. సదరు తాకట్టు బాకీ జె.డి.ఆర్ అయినా పగడాల సుబ్బారావు తీర్చియున్నారు.
SCHEDULE : PRAKASAM DISTRICT KARAMCHEDU MANDAL SWARNA POST SWARNA PALEM VILLAGE POST OFFICE BAZAR W-B: 0-2, SURVEY NO:577 - HOUSE NO:2-14 EXTENT 152.75 SQ. YARDS BUILT 672 SQ. FEET R.C.C. BUILDING WITHIN THE BELOW GIVEN BOUNDARIES:
NORTH : CIRCAR BAZAR FEET 25
SOUTH : HOUSE AND SITE OF PAGADALA VENKAIAH FEET 55
EAST : CIRCAR BAZAR FEET 25
WEST : HOUSE AND SITE OF KOTA KRISHNA RAO FEET 25
డి.హెచ్.ఆర్, విలువ రూ.5,00,000/-
అమీనా విలువ రూ. 7,00,000/-
వేలం వాయిదా తేది:09-03-2023
ఫర్ దర్ వాయిదా తేది: 16-03-2023
ఇట్లు
మండవ వీరాంజనేయులు
డి.హెచ్.ఆర్ తరుపు అడ్వకేట్,
పర్చూరు
Cell : 9299707188

కూలిన ఏటీఎం గది సీలింగ్

- రూ.2 లక్షల నష్టం
- విద్యుత్ షార్ట్ సర్క్యూట్ వల్లే..

ప్రజాశక్తి-టంగుటూరు

స్థానిక కొండపి రోడ్డులోని భారతీయ స్టేట్ బ్యాంకు శాఖకు చెందిన ఏటీఎం గది సీలింగ్ హఠాత్తుగా కూలింది. ఈ ప్రమాదంలో రూ.2 లక్షల మేర నష్టం వాటిల్లింది. మంగళవారం స్టేట్‌బ్యాంక్ పక్కనే ఉన్న ట్రాన్స్‌ఫారం పైకి వానరాలు ఎక్కి కదిలించడంతో షార్ట్ సర్క్యూట్‌కు గురైంది. దీంతో ఏటీఎం శాఖలో విద్యుత్ వైర్లు అంటుకొని పేలిన శబ్దం వచ్చినట్లు స్థానికులు చెబుతున్నారు. ఏటీఎం గది పైన చేసి ఉన్న పిఒపి సీలింగ్ ఒక్కసారిగా కూలిపోయింది. అదే సమయంలో ఏటీఎంలో ఉన్న ఇద్దరు వ్యక్తులు బయటకు పరుగులు తీశారు. ఏటీఎం గదిలో మొదటగా ఒకవైపున మాత్రమే సీలింగ్ కూలిపడటంతో లోపల ఉన్న ఇద్దరు వ్యక్తులు వెంటనే అప్రమత్తమై బయటకు పరుగులు తీశారు. స్వల్ప గాయాలతో ఎలాంటి ప్రాణహాని లేకుండా బయటపడగలిగారు.

రూ.2 లక్షల నష్టం: వి శ్యామ్, ఎస్‌బిఐ చీఫ్ మేనేజర్, టంగుటూరు

ఏటీఎం విద్యుత్ షార్ట్ సర్క్యూట్ ప్రభావంతో దాదాపు రూ.2 లక్షల నష్టం సంభవించినట్లు ఎస్‌బిఐ టంగుటూరు శాఖ మేనేజర్ వి శ్యామ్ పేర్కొన్నారు. ఈ షార్ట్ సర్క్యూట్ వల్ల ఏటీఎం గదిలోని సీలింగ్ కూలిపోవడమే కాక 5 ఫ్యాన్లు మరమ్మతులకు గురయ్యాయన్నారు. అదేవిధంగా సీసీ కెమెరా మానిటర్ కూడా పేలిపోయినట్లు తెలిపారు. విద్యుత్ వైరింగ్ అంతా అస్తవ్యస్తంగా మారిందని, నగదు యంత్రాలు కూడా మరమ్మతులకు గురైనట్లు అనుమానిస్తున్నారు. వీటి విలువ సుమారు రూ.2 లక్షల వరకు ఉంటుందని బ్యాంక్ మేనేజర్ వి శ్యామ్ ప్రజాశక్తికి వివరించారు.

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌కు గురైన ఏటీఎం గదిని పరిశీలిస్తున్న మేనేజర్ శ్యామ్, కూలిన ఎటిఎం సీలింగ్

విద్యాభివృద్ధికి కృషి చేద్దాం: ఎమ్మెల్యే

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

విద్యార్థులకు ఉపాధ్యాయులు నాణ్యమైన విద్యను అందించి వారి అభివృద్ధికి పాటుపడాలని ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి అన్నారు. మంగళవారం సాయంత్రం మండల పరిధిలోని మిట్టమీదపల్లి గ్రామంలోని మోడల్ స్కూలును ఆయన ఆకస్మికంగా పరిశీలించారు. ఈ సందర్భంగా పాఠశాలలో విద్యార్థుల హాజరు శాతం, ఉత్తీర్ణత శాతం మెరుగు పరిచేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కోరారు. పాఠశాలలో మౌలిక వసతులు, తదితర అంశాలను ఉపాధ్యాయులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చిదిద్దాలని రాష్ట్రంలో ప్రతి పేద విద్యార్థికి నాణ్యమైన విద్యను

మాట్లాడుతున్న ఎమ్మెల్యే కేపీ నాగార్జునరెడ్డి

అందించాలనే ఉద్దేశంతో రాష్ట్ర వ్యాప్తంగా మారుమూల గ్రామీణ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన మోడల్ స్కూల్‌ను పేద విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. ఉపాధ్యాయులు కూడా విద్యార్థులను నూరు శాతం ఉత్తీర్ణత సాధించే దిశగా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట గ్రామ సర్పంచ్ మున్నంగి కోటేశ్వరి, మోడల్ స్కూలు ఉపాధ్యాయులు, వైసిపి నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బాచిన కృష్ణ చైతన్య

పేదరిక నిర్మూలనకు సిఎం జగన్ కృషి

ప్రజాశక్తి-సంతమాగులూరు

పేదరిక నిర్మూలనే లక్ష్యంగా పరిపాలన చేస్తున్న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి పాలనను, సచివాలయ కన్వీనర్లు, గృహ సారథులు, ప్రతి ఒక్కరికీ వివరించాలని రాష్ట్ర శాప్ నెట్ ఛైర్మన్, అద్దంకి నియోజకవర్గం వైసిపి ఇన్‌ఛార్జి బాచిన కృష్ణ చైతన్య పిలుపునిచ్చారు. మంగళవారం మండలంలోని పుట్టావారిపాలెం గ్రామ సమీపంలో ఉన్న వల్లభ పాల డెయిరీ ఆవరణలో వైసిపి పార్టీ మండల కన్వీనర్ చింతా రామారావు అధ్యక్షతన జరిగిన మండల సచివాలయ, కన్వీనర్లు, గృహ సారథుల సమన్వయ అవగాహన సదస్సులో ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా చైతన్య మాట్లాడుతూ, గత మూడున్నర ఏళ్లుగా కరోనా మహమ్మారితో రాష్ట్రం ఆర్థిక సంక్షోభంలో ఉన్నా, దేశంలో మరెక్కడా లేని విధంగా సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రికే దక్కిందన్నారు. దేశ చరిత్రలో సుపరిపాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అని అన్నారు. రాష్ట్రంలోని మొత్తం 175 అసెంబ్లీ స్థానాలలో విజయం సాధించి చరిత్ర సృష్టించాలనే లక్ష్యంతో పార్టీ కార్యక్రమాలను ప్రజలకు వివరించి, రానున్న సాధారణ ఎన్నికలలో అత్యధిక మెజార్టీతో విజయమే లక్ష్యంగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి అడవి శ్రీనివాసరావు, నాయకులు బొల్లినేని రామకృష్ణ, ఒరుగంటి కోటిరెడ్డి, ముసలారెడ్డి, నాగబోతు రామాంజనేయులు, దమ్ము శ్రీను, అట్లా పెద్ద వెంకటరెడ్డి, దుద్దేల గాలెయ్య, ఎంపిటిసీలు, సర్పంచులు తదితరులు పాల్గొన్నారు.

సాయం అందజేసిన రావూరి శివరామ ప్రసాద్‌కు అభినందనలు తెలుపుతున్న దృశ్యం

పాఠశాల పూర్వ విద్యార్థికి ధన్యవాద సభ

ప్రజాశక్తి-పంగులూరు

మండలంలోని చందలూరు గ్రామంలోని, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఉన్న ఆర్వో ప్లాంట్ ఆధునీకరణ పనులకు రూ.60 వేలను అందజేసిన, పాఠశాల పూర్వ విద్యార్థి రావూరి శివరామ ప్రసాద్‌కు అభినందన సభ మంగళవారం పాఠశాల ఆవరణలో జరిగింది. ఈ సభకు అధ్యక్షత వహించిన పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుమ్మా శ్రీనివాసరావు మాట్లాడుతూ, పాఠశాలలో ఆర్వో ప్లాంట్‌ను ఆధునీకరించడం వలన, విద్యార్థులకు స్వచ్ఛమైన తాగునీరును అందించే అవకాశం ఏర్పడిందని పేర్కొన్నారు. పాఠశాల ఆర్వో ప్లాంట్ ఆధునీకరణ పనులకు రూ.60 వేల ఆర్థిక సాయాన్ని అందించిన శివరామ ప్రసాద్‌కు ధన్యవాదాలు తెలిపారు. ఈ సమస్యను ఆయన దృష్టికి తీసుకెళ్లిన పాఠశాల పూర్వ ప్రధానోపాధ్యాయులు తాతయ్య మాస్టారుకు, ఆధునీకరణ పనులను దగ్గర ఉండి పూర్తి చేయించిన, పాఠశాల ప్రధాన దాత వారసుడు అడ్డగడ సుబ్బయ్యకు, ఈ పనిని మొత్తం సమన్వయం చేసిన ఉపాధ్యాయుడు శ్రీనివాసరావుకు, ఆయన కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రావూరి ఉమామహేశ్వరరావు, చిట్టాబత్తిన శేషారావు పాల్గొన్నారు. అనంతరం శివరాం ప్రసాద్, ఆయన తండ్రి ఉమామహేశ్వరరావును పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయేతర సిబ్బంది సన్మానించారు.

కోర్టు ఉత్తర్వులు అధికారికి అందజేత

ప్రజాశక్తి-చెరుకుపల్లి

రేషన్ డీలర్లకు దిగుమతి చేసే బియ్యం, పంచదార కందిపప్పు తదితర నిత్యావసర వస్తువులకు దిగుమతి చార్జీలను ప్రభుత్వమే భరించాలని హైకోర్టు ఉత్తర్వులను జారీ చేసింది. గతంలో రేషన్ డీలర్ల అసోసియేషన్ నాయకులు తాము దిగుమతి చార్జీలు చెల్లించలేమని, వాటిని ప్రభుత్వమే చెల్లించాలని హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా, రేషన్ డీలర్లకు అనుకూలంగా ప్రభుత్వం తీర్పును వెలువరించింది. ఈ మేరకు తీర్పును అమలు చేయాలని హైకోర్టు ఉత్తర్వులను మంగళవారం జిల్లా పౌర సరఫరాల అధికారి విలియమ్స్‌కు, పౌర సరఫరాల శాఖ జిల్లా మేనేజర్ వి శ్రీలక్ష్మికి ఉత్తరులను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా రేషన్ డీలర్ల అసోసియేషన్ అధ్యక్షుడు టి రవిచంద్రారెడ్డి మాట్లాడుతూ, గతంలో ప్రభుత్వం జారీ చేసిన ఉత్తర్వుల మేరకు దిగుమతి చార్జీలను ప్రభుత్వం భరించాలని, తాము హైకోర్టులో పిటిషన్ దాఖలు చేయగా రేషన్ డీలర్లకు అనుకూలంగా ఉత్తర్వులు వచ్చాయని, వీటిని అమలు చేయాలని రాష్ట్ర వ్యాప్తంగా అన్ని జిల్లాలలో వినతి పత్రాలు అందజేస్తున్నామని తెలిపారు. కార్యక్రమంలో రేషన్ డీలర్ల నాయకులు, కే శ్రీనివాసరావు, రామకోటేశ్వరరావు, తాతారావు తదితరులు పాల్గొన్నారు.

ఉరేసుకుని వివాహిత ఆత్మహత్య

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

వివాహిత వంటగదిలో చీరతో ఉరివేసుకుని ఆత్మహత్యకు పాల్పడిన ఘటన నగరంలోని గొడుగుపాలెంలో మంగళవారం వెలుగు చూసింది. వన్ టౌన్ పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఆదిలక్ష్మి(36), వెంకట్రావ్ భార్యా భర్తలు. వీరికి ఒక అబ్బాయి ఉన్నారు. అయితే ఆదిలక్ష్మి గత రాత్రి అందరూ నిద్రిస్తున్న సమయంలో వంటగదిలో చీరతో ఫ్యాన్ హుక్‌కు కట్టి ఉరివేసుకుని మృతి చెందింది. ఉదయాన్నే ఆమె భర్త వెంకట్రావ్ చూసి కిందకు దించాడు. అప్పటికే ఆమె మృతి చెందిందని తెలిపాడు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు 1 టౌన్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తి అరెస్ట్

ప్రజాశక్తి-సింగరాయకొండ

సింగరాయకొండ ఆర్‌టిసి బస్టాండ్ ఎదుట అక్రమంగా మద్యం అమ్ముతున్న వ్యక్తిని మంగళవారం సింగరాయకొండ ఎస్ఐ ఫిరోజా ఫాతిమా ఆధ్వర్యంలో దాడి చేసి పట్టుకున్నారు. సోమరాజుపల్లి పంచాయతీ లోని ఆవులవారిపాలెం చెందిన సాదం కొండయ్య అనే వ్యక్తి అక్రమంగా మద్యం అమ్మకాలు చేపడుతుండగా బస్టాండ్ ఎదురుగా ఉన్న ఇండియన్ టీ కొట్టు పక్కన తెల్ల ప్లాస్టిక్ సంచిలో పెట్టుకొని బీబీ రిలాస్ బ్రిలియంట్ బ్లెండ్ సుపీరియల్ బ్రెయిన్ విస్కీ బాటిల్ 8 బాటిల్స్‌ను స్వాధీనం చేసుకున్నారు. వాటి విలువ సుమారు రూ.1,200 ఉంటుందని ఎస్ఐ ఫిరోజా ఫాతిమా తెలిపారు. స్వాధీనం చేసుకున్న మద్యం బాటిల్స్‌తో ముద్దాయి బ్రాహ్మయ్యను అదుపులోకి తీసుకొని కోర్టుకు హాజరు పరిచినట్లు తెలిపారు.

గడువు తీరిన వాహనాల వేలం

ప్రజాశక్తి-ఒంగోలు క్రైం

పోలీస్ శాఖలో గడువు తీరిన వాహనాలు మార్చి 15వ తేదీన వేలం నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్‌పి మల్లికగర్గ్ మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. వాహనాలు లాట్‌లుగా ఏర్పాటు చేసి ఇ-వేలం ప్రక్రియ ద్వారా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. వాహనాలను ముందుగా చూసుకుని నిర్ధారించుకోవచ్చని తెలిపారు. ఆన్‌లైన్ ద్వారా బిడ్డింగ్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. జరుగుతుందని తెలిపారు.

బాధితులకు ఆర్థిక సాయం

ప్రజాశక్తి-బాపట్ల

అగ్ని ప్రమాద బాధితులను ఆదుకునేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని బాపట్ల ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ గౌరవ అధ్యక్షులు వేజెండ్ల శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం విద్యుదాఘాతంతో జరిగిన అగ్ని ప్రమాదంలో పట్టణంలోని ఉప్పరపాలేనికి చెందిన షేక్ సైదాబీ పూరిల్లు పూర్తిగా దగ్ధమైంది. అగ్ని ప్రమాద బాధితులకు బాపట్ల ఫ్రెండ్స్ ఆదర్శ యూత్ ఆర్గనైజేషన్ సభ్యులు తమవంతు సాయంగా రూ.5 వేలు నగదును బాధిత కుటుంబానికి అందజేశారు. కార్యక్రమంలో కార్యదర్శి బత్తుల సురేష్, ట్రెజరర్ జోగి సువర్ణ, సభ్యులు బక్కా దీపక్, చెగుడి దాసు, యాశం రాజా రమేష్ పాల్గొన్నారు.

రమణారావును పరామర్శిస్తున్న ఎంపిపి శ్రీనివాసరావు

రమణారావుకు పరామర్శ

ప్రజాశక్తి-చీమకుర్తి: ఆంధ్రప్రదేశ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ రాష్ట్ర నాయకులు, సూర్యప్రతిక రిపోర్టర్ ఎంవి రమణారావును ఎంపిపి యద్దనపూడి శ్రీనివాసరావు, వైసిపి మండల కన్వీనర్ పమిడి వెంకటేశ్వర్లు పరామర్శించారు. రమణారావు ఇటీవల రోడ్డు ప్రమాదంలో గాయపడి చికిత్స పొందుతున్నారు. ఈ నేపథ్యంలో మంగళవారం రాత్రి రమణారావును ఆయన నివాసంలో కలిసి పరామర్శించారు. త్వరగా కోలుకోవాలని ఆశించారు. కార్యక్రమంలో గాడిపర్తివారిపాలెం సొసైటీ ఛైర్మన్ విజయభాస్కరరెడ్డి పాల్గొన్నారు.

అన్న క్యాంటీన్లో అన్నం వడ్డిస్తున్న దాతలు

అన్న క్యాంటీన్‌కు 114 రోజులు

ప్రజాశక్తి-బాపట్ల

బాపట్ల తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్న క్యాంటీన్ 114వ రోజుకు చేరింది. ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా పేదలకు అన్నదానం చేస్తున్న అన్న క్యాంటీన్‌కు తాజాగా మంగళవారం బాపట్ల వాసి ఆస్ట్రేలియాలో నివాసం ఉంటున్న కర్పూరపు కృష్ణ కౌండిన్య పుట్టినరోజు సందర్భంగా ఆయన తండ్రి కర్పూరపు వేణుగోపాలరావు 350 మంది పేదలకు అన్నదానానికి ఆర్థిక సహాయం అందించారు. అన్న ఎన్టీఆర్ ఆశయాలకు అనుగుణంగా పేదల ఆకలి తీర్చే అన్న క్యాంటీన్ నిర్వహణలో భాగస్వాములై తమవంతు సహకారాన్ని అందిస్తున్న దాతలకు నరేంద్రవర్మ ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో తానికొండ దయాబాబు, గోలపల శ్రీనివాసరావు, కర్పూరపు వేణుగోపాలరావు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

ట్యాప్ లేక పైపులైన్ నుంచి వృథాగా అవుతున్న తాగునీరు

వృథాగా పోతున్న తాగునీరు

ప్రజాశక్తి-చెరుకుపల్లి

మండల కేంద్రమైన చెరుకుపల్లిలో రోజుల తరబడి మంచినీరు వృథా అవుతుంది. మండల పరిషత్ కార్యాలయం వెనకవైపునున్న సంపత్‌బాబు కాలనీలో గత కొన్ని రోజులుగా కుళాయిలు విరిగిపోయి టాప్‌లు కూడా ఏర్పాటు చేయకపోవడంతో మంచినీరు వృథాగా పోతుంది. చెరుకుపల్లిలోనే కొన్ని ప్రాంతాలలో మంచినీరు అందడం లేదని ఇటీవల అధికారులకు వినతి పత్రాలు కూడా అందజేశారు. ఈ మేరకు అధికారులు వెంటనే స్పందించి నీటి వృథా అరికట్టాలని కోరుతున్నారు.

1 నుంచి మహిళలకు శిక్షణ

ప్రజాశక్తి-రేపల్లె

మెడికల్ అండ్ కల్చరల్ అసోసియేషన్, ఎలిప్ సంస్థ సంయుక్త ఆధ్వర్యంలో పలువురు దాతలు పరిమి బాలాజీ (కాలిఫోర్నియా), మమత సహకారంతో పట్టణంలోని గుత్తికొండ లక్ష్మీనారాయణ కల్యాణ మండపంలో మార్చి 1వ తేదీ నుంచి మహిళలకు ఉపాధి అవకాశాలు మెరుగుపరిచే శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ఎంసీఏ మాజీ ఉపాధ్యక్షుడు డాక్టర్ వి ప్రకాశరావు తెలిపారు. స్థానిక ఎంసీఏ హాల్లో మంగళవారం విలేకరులతో మాట్లాడారు. ఉచిత కుట్టుశిక్షణ, జ్యూట్ బ్యాగ్‌ల తయారీ, ఫ్యాషన్ డిజైనింగ్ కోర్సులపై 2 నెలల పాటు శిక్షణ తరగతులు నిర్వహిస్తామని అన్నారు. శిక్షణ పూర్తి చేసుకున్న మహిళలకు సర్టిఫికెట్లు అందజేస్తున్నట్లు చెప్పారు. 26వ తేదీ లోగా పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. పూర్తి వివరాలకు మేనేజర్ (9849604205)ను సంప్రదించాలని కోరారు.

గృహ నిర్మాణాలను పూర్తి చేయాలి: ఆర్‌డిఒ

ప్రజాశక్తి-మార్టూరు రూరల్

జగనన్న లేఅవుట్లలో గృహ నిర్మాణాలు చేస్తున్న లబ్ధిదారులు మార్చి నాటికి ఇళ్ల నిర్మాణాలను పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలకు సిద్ధంగా ఉండాలని బాపట్ల ఆర్‌డిఒ జి రవీందర్ అన్నారు. మంగళవారం మార్టూరు, కోలలపూడి గ్రామాలలో పర్యటించిన ఆర్‌డిఒ ఆయా గ్రామాలలో లబ్ధిదారులతో నేరుగా మాట్లాడారు. డ్వాక్రా గ్రూప్‌లలోని మహిళలు రూ.35 వేల రుణ సహాయం పొందవచ్చని తెలిపారు. ముందుగా మార్టూరు జగనన్న లేఅవుట్లలోని గృహ నిర్మాణాలను, కోలలపూడిలో రీసర్వే పూర్తిచేసుకున్న భూములను పరిశీలించారు. అనంతరం మార్టూరులో లబ్ధిదారులకు భూ హక్కు జేపత్రాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మార్టూరు ఇన్‌ఛార్జి తహశీల్దారు వెంకటరెడ్డి, ఎంపిడిఒ గరికపూడి నితిన్, డిటి ప్రహర్ష, ఆర్ఐ రహమాన్ బాషా తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనాభిలాషను పెంచుదాం

ముందుతరాలకు మాతృభాషను పంచుదాం: గ్రంథాలయ సంఘం రాష్ట్ర కార్యదర్శి శారద ● బాపట్లలో పుస్తక ప్రదర్శన ప్రారంభం

ప్రజాశక్తి-బాపట్ల

నానాటికీ తరిగిపోతున్న పుస్తక పఠనాభిరుచిని ప్రజల్లో తిరిగి పెంపొందించి మాతృభాషలోని మాధుర్యాన్ని ముందు తరాలకు పంచుదామని రాష్ట్ర గ్రంథాలయ సంఘం కార్యదర్శి డాక్టర్ రావి శారద అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా బాపట్ల రోటరీ కల్యాణ మండపంలో బాపట్ల రచయితల సంఘం, లయన్స్ క్లబ్ ఆఫ్ బాపట్ల టౌన్, రోటరీ క్లబ్ బాపట్ల, రసరంజని ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఉచిత పుస్తక ప్రదర్శనను శారద ప్రారంభించారు. ప్రదర్శనలో పుస్తకాలను ఆసక్తిగా తిలకించిన ఆమె మాట్లాడుతూ నాడు విజ్ఞాన సముపార్జనకు పుస్తకాలు ప్రామాణికంగా ఉండేవని అన్నారు. నేడు సెల్ ఫోన్‌లో ఈ -పుస్తకాలు రంగంలోకి దిగాయని అన్నారు. గ్రంథస్థం చేసిన పుస్తకాలు చదవడం సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. పుస్తక పఠనాభిలాషను పెంపొందిస్తేనే సంస్కృతి, సాంప్రదాయ వికాసం పెరుగుతుందన్నారు. ఇక్కడ ఏర్పాటు చేసిన పుస్తక ప్రదర్శనలో 5 వేలకు పైగా వివిధ విభాగాలకు చెందిన పుస్తకాలను పుస్తక ప్రియులు ఉచితంగా అందుకున్నారు. పట్టణ, పల్లె ప్రాంతాల ప్రజల్లో తిరిగి విస్తృతంగా ప్రచారం చేసి ఉచిత పుస్తక ప్రదర్శనకు తోడ్పాటునందించిన రసరంజని వ్యవస్థాపక అధ్యక్షులు బూర్గుల సంగమేశ్వర శాస్త్రి కృషి అభినందనీయమన్నారు. కార్యక్రమంలో తిమ్మన శ్యాంసుందర్, నందిరాజు విజయ్ కుమార్, అన్నం పూర్ణచంద్రరావు, పిసి సాయిబాబు పాల్గొన్నారు.

సాహితీ భారతి ఆధ్వర్యంలో..

మాతృభాష అవనిలోనే మిన్న అని బాపట్ల సీనియర్ సిటిజన్స్ అధ్యక్షులు జివి సుబ్రహ్మణ్యం అన్నారు. మంగళవారం మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకొని బాపట్ల సాహితీ భారతీ ఆధ్వర్యంలో బాపట్ల సీనియర్ సిటిజన్స్ కార్యాలయంలో జరిగిన సభలో 'సాహితీ సుధ' బిరుదును పలువురు సాహితీ సేవకులకు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా బ్రహ్మం మాట్లాడుతూ మాతృభాషను మర్చిపోవడం అంటే కన్న తల్లిని విస్మరించినట్లేనన్నారు. సభకు అధ్యక్షత వహించిన బిడి ప్రసాద్ (బందా బాబు) మాట్లాడుతూ తల్లిదండ్రులు తమ పిల్లలకు బాల్యం నుంచే మాతృభాషను అలవాటు చేసి భాషాభివృద్ధికి కృషి చేయాలని అన్నారు. ఈ సందర్భంగా తెలుగు భాషకు సేవలకు గుర్తింపుగా రేపల్లె ఎన్టీఆర్ కళాపరిషత్ అధ్యక్షులు, కళాతపస్వి పోలూరు సుబ్బారావు, తెలుగు పండితులు దివి శ్రీనివాసమూర్తి, ప్రముఖ సంఘ సేవకులు పిసి సాయిబాబును సాహితీ భారతి ఘనంగా సన్మానించింది. సభలో సాహితీ భారతి అధ్యక్షులు రావూరి నరసింహవర్మ, ఆదం షఫీ, ప్రజా వైద్యులు, కవి డాక్టర్ శ్రీనివాస్, మర్రి మాల్యాద్రిరావు, ప్రముఖ రచయిత, చరిత్ర పరిశోధకులు మన్నె శ్రీనివాసరావు, బొడ్డుపల్లి శ్రీరామచంద్రమూర్తి, ఎన్ కృష్ణ, బోలగాని వెంకటేశ్వర్లు, శ్రీహరిరావు, దర్శి శ్రీనివాసరావు, ఎన్టీఆర్ కళాపరిషత్ సభ్యులు వంకాయలపాటి హరిబాబు, వెంకు పాల్గొన్నారు.

పుస్తకాలను తిలకిస్తున్న డాక్టర్ రావి శారద

చీరాల: సంభాషిస్తేనే మాతృభాషకు మనుగడ అని పేరాల హైస్కూల్ ప్రధానోపాధ్యాయులు బి సాల్మన్ అన్నారు. మంగళవారం అంతర్జాతీయ మాతృ భాషా దినోత్సవం సందర్భంగా మంగళవారం ఆంధ్రరత్న పురపాలకోన్నత పాఠశాలలో మాతృభాషా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మాతృభాష తెలుగుని సుసంపన్నం చేసిన గిడుగు రామమూర్తి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ మనిషి తన భావాలను వ్యక్తపరిచే ఒక సాధనం భాష అని భూమిపై ఉన్న అన్ని జీవరాశుల్లో మానవుడు ఒక్కడే తన భావాలను మాటల రూపంలో వ్యక్తం చేయగలుగుతాడని అన్నారు. మనిషి తన మనసులోని అభిప్రాయాలు, భావాలను బహిర్గతం చేయడానికి ముఖావయవంతో చేసే అర్థవంతమైన ధ్వనుల సముదాయమే భాష అని అన్నారు. మనిషి పుట్టగానే తల్లి ఒడిలో నేర్చుకునే పదాలే మాతృభాష అని పేర్కొన్నారు. అవి మనిషికి ఎంతో విలువైనవని అమ్మ పలుకులోని ఆప్యాయత అనురాగం మరెక్కడా దొరకవని అన్నారు. మనిషి తాను ప్రపంచంలో అన్ని చోట్ల జయించాలంటే తన మాతృభాషను గౌరవించాలన్నారు. మనస్సులోని భావాలను సహజంగా వ్యక్తం చేయగల శక్తి మాతృభాషలో ఉందని అందుకే మహనీయులు అందరూ మాతృభాషను తొలుత నేర్చుకొన్నవారేనన్నారు. నేడు మాతృభాషను నిర్లక్ష్యం చేస్తూ పరభాషల వెంట పరుగులు తీస్తున్నారని ఇతర భాషలను నేర్చుకోవడం అవసరమే కానీ ఆ నెపంతో మాతభాషను చిన్న చూపు చూడరాదని అన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పావళ్ళ శివవరప్రసాద్, టి చంద్ర శేఖర్, రాజేంద్రప్రసాద్, వెలుగొండారెడ్డి, పవని భానుచంద్రమూర్తి, సీహెచ్ మాధవి, సుకుమారి, ప్రసన్న కుమారి, మంత్రి కృష్ణమోహన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

అద్దంకి: అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవం సందర్భంగా సృజన సంస్థ ఆధ్వర్యాన పుట్టంరాజు బుల్లెయ్య-రామలక్ష్మమ్మ ఛారిటబుల్ ట్రస్టు సహకారంతో అష్టావధాని ఇలపావులూరి శేష శ్రీధరశర్మ 11వ అష్టావధానం కాకాని పాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో మంగళవారం జరిగింది. ఈ కార్యక్రమానికి ప్రధానోపాధ్యాయుడు నరాల చిన గురవయ్య అధ్యక్షత వహించారు. పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి అవధానసభను ప్రారంభిస్తూ మాతృ భాషలో విద్యాబోధన ద్వారా విద్యార్థికి స్వీయ అధ్యయనం, అవగాహన పెరుగుతుందని, ఆత్మస్థైర్యంతో పాఠ్యాంశాలు అర్థం చేసుకుని పైచదువులు కొనసాగిస్తాడని అన్నారు. తెలుగు వారికి సొంతమైన ఈ అవధాన కార్యక్రమాన్ని పాఠశాలల్లో నిర్వహించడం ద్వారా విద్యార్థులకు మాతృభాష పట్ల అభిమానం, గౌరవం పెరుగుతుందని అన్నారు. నిషిద్ధాక్షరికి శ్రీమాన్ నారాయణం బాలసుబ్రహ్మణ్యం, సమస్యకు గాడేపల్లి దివాకరదత్తు, దత్తపదికి పుట్టంరాజు శ్రీరామచంద్రమూర్తి, వర్ణనకు డాక్టర్ జె ప్రతాప్, ఆశువుకు లక్కరాజు శ్రీనివాసరావు, వ్యస్తాక్షరికి ఉండవల్లి ఈశ్వరమ్మ, యాంత్రిక గణితానికి కె శ్రీనివాసరావు, అప్రస్తుతానికి కె అనిలకుమార సూరి పృచ్ఛకులుగా వ్యవహరించారు. శేష శ్రీధర శర్మ అవధానం ఆద్యంతం ఆహ్లాదకరమైన వాతావరణంలో రసజ్ఞులు మెచ్చుకునే విధంగా సాగింది. ఈ కార్యక్రమంలో ఎస్ అనురాధకుమారి, వివి రామకృష్ణారావు, సిహెచ్ లక్ష్మీశ్రీనివాసులు, జి సునీత, ఆర్ పద్మావతి, కె శ్రీనుబాబు, ఎ సింగయ్య, ఎంవి శేషుబాబు, సిహెచ్‌వి రామకృష్ణారెడ్డి, ఎ ఆంజనేయులు, సిహెచ్‌వి సుబ్బారావు, ఎన్‌వి నారాయణ పాల్గొన్నారు.

రేపల్లె: తెలుగుభాష గొప్పదనాన్ని ప్రపంచ దేశాలకు చాటిచెప్పిన మహనీయులను స్మరించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందని రిటైర్డ్ తెలుగు అధ్యాపకులు వృషాద్రిపతి అన్నారు. స్థానిక ఏబీఆర్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో మాతృభాష దినోత్సవాన్ని మంగళవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుభాషను పెంచి పోషించిన శ్రీకృష్ణదేవరాయలు చిరస్మరణీయుడన్నారు. అదేవిధంగా తెలుగు వాడుక భాషను ప్రపంచానికి పరిచయం చేసిన గిడుగు రామ్మూర్తి గురించి విద్యార్థులకు తెలియజేయాల్సిన గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. ఒక జాతి చరిత్ర, సంస్కృతి ఆయా మాతృభాషల్లోనే ఉంటుందని, కావున మాతృభాష పరిరక్షణ మనందరి బాధ్యత అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోఆర్డినేటర్ ఏసుపాదం, ఉపాధ్యాయులు భీమయ్య, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

చీరాలలో గిడుగు రామ్మూర్తి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న విద్యార్థులు

బాపట్లలో సాహితీ సేవకులను సన్మానిస్తున్న దృశ్యం

శనగ కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలి: రైతు సంఘం

ప్రజాశక్తి-పంగులూరు

రైతులు పండించిన శనగలను కొనుగోలు చేసేందుకు, ప్రభుత్వం శనగల కొనుగోలు కేంద్రాలను ప్రారంభించాలని, రైతు సంఘం బాపట్ల జిల్లా కార్యదర్శి తల్లపనేని రామారావు కోరారు. మంగళవారం పంగులూరులో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, బాపట్ల జిల్లాలో సుమారు 80 వేల ఎకరాల్లో రైతులు శనగ పంటను సాగు చేశారని అన్నారు. పంగులూరు, అద్దంకి, కొరిసపాడు, యద్దనపూడి, ఇంకొల్లు, పర్చూరు, చిన్నగంజాం, కారంచేడు మండలాల్లో అధికంగా సాగు చేశారన్నారు. ఈ మండలాల్లో ప్రభుత్వం రైతు భరోసా కేంద్రాల ద్వారా కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయాలని రామారావు కోరారు. రైతులు గత నాలుగేళ్లుగా సరైన ధర రాక, శనగలను కోల్డ్ స్టోరేజీలో పెట్టుకొని నష్టపోతున్నారన్నారు. ఈ సంవత్సరం కూడా సరైన ధర లేకపోతే శనగలు మొత్తం కోల్డ్ స్టోరేజీలకు తరలిపోయే అవకాశం ఉందని అన్నారు. ఈ సంవత్సరం అధిక వర్షాల వల్ల ఈపాటికి శనగ రైతులు కొంత నష్టపోయారని ఆయన చెప్పారు. ప్రభుత్వం శనగల కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయకపోతే, ప్రైవేట్ వ్యాపారులు పూర్తిగా ధరలు తగ్గించి రైతులను నిలువునా ముంచే అవకాశం ఉందని కూడా ఆయన హెచ్చరించారు. ప్రస్తుతం ప్రభుత్వం ప్రకటించిన మార్కెట్ ధర క్వింటాలు రూ.5,335 రూపాయలుండగా, బయట మార్కెట్లో 4,400 రూపాయలు మాత్రమే ఉందని చెప్పారు. ఈ రేటు ప్రకారం రైతులు శనగలను అమ్ముకుంటే, క్వింటాకు 800 రూపాయలు నష్టపోవాల్సివస్తుందని చెప్పారు. ఎకరాకు కౌలుతో కలుపుకొని సుమారు 35 వేల రూపాయల వరకు రైతులు పెట్టుబడి పెట్టారని, ఎకరాకు 7, 8 క్వింటాళ్లు మాత్రమే దిగుబడి వస్తోందని పేర్కొన్నారు. ప్రైవేట్ వ్యాపారులకు సరుకు అమ్ముకుంటే ఎకరాకు 6 నుంచి 7 వేల రూపాయల వరకు నష్టపోవాల్సి వస్తోందని చెప్పారు. కనుక ప్రైవేట్ వ్యాపారం నుంచి శనగ రైతులను కాపాడాలంటే, శనగ పండించిన ప్రతి మండల కేంద్రంలో శనగల కొనుగోలు కేంద్రం ప్రారంభించాలని రామారావు డిమాండ్ చేశారు. శనగలు పండి రైతుల చేతికి వచ్చేసరికి శనగల కొనుగోలు కేంద్రాలు ప్రారంభిస్తే రైతులు వెంటనే అమ్ముకుంటారని, లేకపోతే ప్రైవేటు వ్యక్తులను ఆశ్రయించాల్సి వస్తుందని అన్నారు. శనగల కొనుగోలు కేంద్రంలో అమ్ముకుంటే రైతుల డబ్బులు కూడా గ్యారెంటీ ఉంటుందని తెలిపారు. తక్షణమే ప్రభుత్వం స్పందించి, కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలని ఆయన కోరారు.

శనగలను చూపుతున్న రైతు సంఘం జిల్లా కార్యదర్శి తలపనేని రామారావు

శివనగర్ కాలనీపై చిన్నచూపు

- మౌలిక వసతులు కరువు
- పేరుకు పోయిన చెత్తాచెదారం
- స్వైరవిహారం చేస్తున్న పందులు
- పట్టించుకోని అధికారులు

చెత్తలో స్వైర విహారం చేస్తున్న పందులు

ప్రజాశక్తి-కనిగిరి

శివనగర్‌కాలనీపై అధికారులు, పాలకులు చిన్నచూపు చూస్తున్నారు. దీంతో ప్రజలకు అవస్థలు తప్పడం లేదు. కనిగిరి మేజర్ పంచాయతీ నుంచి నగరపంచాయతీగా ఆతరువాత మున్సిపాలిటీగా మార్పు చెందింది. ఆమేరకు మౌలిక వసతులు కల్పించడంలో పాలకులు, అధికారులు విఫలమయ్యారు. దీంతో ప్రజలు తీవ్ర పడుతున్నారు. కనిగిరి మున్సిపాలిటీలోని 2వ వార్డు పరిధిలోని శివారు ప్రాంతమైన శివనగర్ కాలనీలో మౌలిక వసతులు కరువై ప్రజలు ఇబ్బంది పడుతున్నారు. పారిశుధ్యం పడకేయటంతో వ్యాధుల భయంతో అల్లాడుతున్నారు. పందులు, కుక్కల,దోమల సైర్యవిహారంతో విలవిలలాడుతున్నారు. నెలల తరబడి సైడుకాల్వలు శుభ్రం చేయ లేదు. చెత్తసేకరణ చేపట్టలేదు. మురుగు కాలువలు పూడికతో నిండి దుర్గంధాన్ని వెదజల్లుతున్నాయి. దీనికి తోడు నీటి సమస్య తీవ్రంగా ఉండటంతో దిక్కుతోచక స్థానికులు అల్లాడుతున్నారు. తమ కాలనీలో సమస్యలు పరిష్కరించాలని స్థానికులు అధికారులు, పాలకులకు పలుమార్లు విజ్ఞప్తి చేశారు. ఆ సమయంలో డీప్ బోరు వేస్తామని,' పైప్‌లైన్ వేస్తామని హామీ ఇచ్చారు. తర్వాత పట్టించుకోలేదు. దీంతో కాలనీలోని సమస్యలు ఎక్కడ వేసిన గొంగలి అక్కడే అన్నచందంగా ఉన్నాయి. అధికారుల, పాలకుల తీరుపట్ల అసహనానికి గురైన కాలనీ ప్రజలు స్వచ్ఛందంగా శుభ్రం చేసుకున్నారు. ఖాళీ బిందెలతో నిరసన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు,పాలకులు చొరవచూపి తమ కాలనీ మౌలిక వసులు కల్పించాలని వారు కోరుతున్నారు.

ఖాళీ బిందెలతో నిరసన తెలుపుతున్న మహిళలు (ఫైల్)

కాలువలుశుభ్రంచేయటం లేదు

బి.ఈశ్వరమ్మ,శివనగర్‌కాలనీ

నెలల తరబడి సైడు కాల్వలు శుభ్రంచేయలేదు. దీంతో కాలువలు మురుగు, చెత్తతో నిండిపోయాయి. దుర్గంధం వెదజల్లుతోంది. దోమలు సైర్వవిహారం చేస్తున్నాయి. ప్రజలు వ్యాధుల బారిన పడి అల్లాడుతున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి మురుగు కాలువలను శుభ్రం చేసి ప్రజలను దోమల బెడద నుంచి కాపాడాలి.

డీప్‌బోర్ ఏర్పాటు చేయలేదు

రేణుక,శివనగర్ కాలనీ

కాలనీలో మౌలిక వసతులు కల్పించాలని గతంలో మున్సిపాలిటీ అధికారులను, పాలకులను కలిశాం. ఆస మయంలో డీప్‌బోర్,పైప్‌లైన్ వేస్తామని హామీ ఇచ్చారు. ఇంతర వరకూ పనులు చేపట్టలేదు. వేసవి సమీపిస్తుండటంతో నీటి సమస్యను తలుచుకొంటే భయమేస్తుంది.

పందులు సైర్యవిహారం చేస్తున్నాయి

కె నాగవేణి ,శివనగర్‌కాలనీ

కాలనీలో పారిశుధ్య చర్యలు చేపట్టడం లేదు. దీంతో చెత్తా చెదారం పేరుకుపోయింది. పందులు, సైర్వ విహారం చేసు _న్నాయి. విషజ్వరాలతో హాస్పిటల్స్ చుట్టూ తిరగాల్సి వస్తుంది.

విద్యార్థులతో మాట్లాడుతున్న ప్రిన్సిపల్

సైన్సు పట్ల అవగాహన కలిగి ఉండాలి

ప్రజాశక్తి -శింగరాయకొండ

విద్యార్థులు సైన్సుపట్ల అవగాహన కలిగి ఉండాలని శింగరాయకొండ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ ఇనకొల్లు శ్రీనివాసరావు తెలిపారు. శింగరాయకొండ మండలం మూలగుంటపాడు లోని భాష్యం పాఠశాలలో వైజ్ఞానిక ప్రదర్శనలు మంగళవారం నిర్వహించారు. ఈ ప్రదర్శనలను ప్రిన్సిపల్ శ్రీనివాస రావు ప్రారంభించారు. అనంతరం శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రతి విద్యార్థి పాఠశాల దశ నుంచే సైన్స్ పై అవగాహన పెంచుకోవాలన్నారు. అనంతరం భాష్యం పాఠశాలలో విద్యార్థులు తయారుచేసిన సైన్స్ పరికరాలను పరిశీలించి వాటిని తయారు చేసిన విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఒంగోలు భాష్యం పాఠశాల ఉపాధ్యాయులు శైలజ, భార్గవి, శింగరాయకొండ భాష్యం పాఠశాల ప్రిన్సిపల్ జయకష్ణ, వైస్ ప్రిన్సిపల్ కొనికి రమేష్ పాల్గొన్నారు.

మాట్లాడుతున్న చంద్రశేఖర్‌రెడ్డి

అభివృద్ధి పనులపై సమీక్ష

ప్రజాశక్తి -శింగరాయకొండ

స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో మండల ప్రత్యేక అధికారి మత్స్యశాఖ అధికారి చంద్రశేఖర్ రెడ్డి ఆధ్వర్యంలో అభివృద్ధి పనులపై మంగళవారం సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చంద్రశేఖర్‌రెడ్డి మాట్లాడుతూ ఉగాది నాటికి జగనన్న కాలనీ లేఅవుట్లలో గృహ నిర్మాణాలు పూర్తి చేసేందుకు అధికారులు కృషి చేయాలన్నారు. ఈమేరకు లబ్ధిదారులకు అవగాహన కల్పించాలన్నారు. నూరు శాతం గృహ నిర్మాణాలు పూర్తి అయ్యేలా అధికారులు కృషి చేయాలన్నారు. గ్రామాల్లో నిర్వహిస్తున్న అభివద్ధిపై సమీక్షించారు. వేసవికాలంలో తాగునీటి సమస్య లేకుండా చూడాలని ఆర్‌డబ్ల్యుఎస్ అధి కారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ షేక్ జమీఉల్లా ,ఆర్డబ్ల్యుఎస్ డిఇ నరసింహారావు , జెఇ కిషోర్, ఎఇ కోట శ్రీహరి, గహ నిర్మాణ శాఖ ఎఇ నాగరాజు, ఇఒఆర్‌డి అంజలీదేవి పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు బహూకరణ

ప్రజాశక్తి-వెలిగండ్ల

మండల పరిధిలోని గండ్లోపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలకు అదే గ్రామానికి చెందిన కట్టా సుబ్బారావు సోదరులు తమ తండ్రి కట్టా తిరుపతయ్య జ్ఞాపకార్థంగా కుర్చీలు, టేబుళ్లు మంగళవారం అందజేశారు. అదేవిధంగా చెన్నంపల్లి పాఠశాలలోని విద్యార్థులకు పలకలు, రాతపుస్తకాలు, జామెంట్రీ బాక్స్‌లు అందజేశారు. ఈ సందర్భంగా దాతలు మాట్లాడుతూ తమ తండ్రి జ్ఞాపకార్థంగా ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులకు చేయూతనందించడం సంతోషంగా ఉందన్నారు. భవిష్యత్‌లోనూ తమ వంతు సహకరం అందిస్తామని తెలిపారు. అనంతరం ఉపాధ్యాయులు, విద్యార్థులకు భోజనం వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో కట్టా సుబ్బారావు, వారి కుటుంబ సభ్యులు, పాఠశాల ప్రధానోపాధ్యాయుడు మల్లెబోయిన రమణయ్య, ఉపాధ్యాయులు ఎం.కృష్ణయ్య, డి.హరికేశవ, విద్యార్థులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలి : జడ్‌పిటిసి

ప్రజాశక్తి-దర్శి

ఎంపిటిసిలు, సర్పంచులు సభ దృష్టికి తెచ్చిన గ్రామాల్లోని సమస్యలను అధికారులు వెంటనే పరిష్కరించాలని జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి అన్నారు. తాళ్ళూరు మండల సర్వ సభ్యసమావేశం ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్‌పిటిసి మారం వెంకటరెడ్డి మాట్లాడుతూ సభ్యులు సభ దృష్టికి వచ్చిన సమస్యలను మళ్లీ జరిగే సర్వసభ్యసమావేశం నాటికి పరిష్కరించాలన్నారు. ఎంపిపి తాటికొండ శ్రీనివాసరావు మాట్లాడుతూ పని చేయని అధికారులపై చర్యలు తీసుకోవాలని ఎంపిడిఒ యువకీర్తిని కోరారు. రాబోవు వేసవిని దృష్టిలో పెట్టుకుని నీటి ఇబ్బందులు లేకుండా చర్యలు చేపట్టాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్‌ఎంపిపి ఇడమకంటి వెంకటేశ్వరరెడ్డి, మంచాల ప్రియాంక నాగర్జునరెడ్డి, కోఆప్షన్ సభ్యులు కరిముల్లా, తహశీల్దారు రామ్మోహన్‌రావు, ఇఒఆర్‌డి ప్రసన్న, సర్పంచులు, ఎంపిటిసిలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న నాయకులు

పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలి

ప్రచారం నిర్వహిస్తున్న ప్రజా సంఘాల నాయకులు

ప్రజాశక్తి-మార్కాపురం

ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థులను గెలిపించాలని ఎపి రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి తెలిపారు. ప్రజా సంఘాల ఆధ్వర్యంలో మార్కాపురంలో మంగళవారం ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వెంకటరామిరెడ్డి, సిఐటియు జిల్లా నాయకుడు పివి.శేషయ్య ఉద్యోగులను, విద్యావంతులను కలిసి కరపత్రాలు అందజేశారు. పట్టభద్రుల స్థానం నుంచి మీగడ వెంకటేశ్వరరెడ్డి, ఉపాధ్యాయ స్థానం నుంచి పొక్కిరెడ్డి బాబురెడ్డి పోటీ చేస్తున్నారన్నారు. వారిద్దరూ ప్రజా జీవితానికి అంకితమయ్యారని వారు పేర్కొన్నారు. ప్రజల కోసం పనిచేసే ఓటర్లకు ఎమ్మెల్సీ ఎన్నికల్లో పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు. మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు వి.రామకృష్ణ, ఎనిబెరర ప్రసాద్, జి.రాజశేఖరరెడ్డి, కె.డేవిడ్, షేక్ నబీరసూల్, బొగ్గు గణేష్‌రెడ్డి, కె.గురునాథం, ఎల్ వెంకటయ్య, ఏసు, రాధాక్రిష్ణ, రామమిరెడ్డి, ఎల్ వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

భవన నిర్మాణ కార్మికులకు
సంక్షేమ పథకాలు అమలు చేయాలి

ప్రజాశక్తి-కంభం రూరల్

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల స్థాయి విస్తత స్థాయి సమావేశం బి.రోశయ్య అధ్యక్షతన మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకుడు టి. ఆవులయ్య మాట్లాడుతూ పోరాట ఫలితంగానే భవన మరియు ఇతర నిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పడినట్లు తెలిపారు. అయితే సంక్షేమ బోర్డు ద్వారా భవన నిర్మాణ కార్మికులకు సంక్షేమ పథకాలు రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయకుండా నిలుపుదల చేసినట్లు తెలిపారు. భవననిర్మాణ కార్మికులకు సంక్షేమ బోర్డు ద్వారా సంక్షేమ పథకాల అమలు చేయాలని లేని పక్షంలో భారీ ఎత్తున ఆందోళన చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో సిఐటియు కంభం మండల కార్యదర్శి టి. దానం సిఐటియు నాయకులు, తిరుపతిరావు తదితరులు పాల్గొన్నారు

నూతన కమిటీ ఎన్నిక

భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడిగా బి. రోశయ్య ,ప్రధాన కార్యదర్శిగా ఎస్‌కె.ఖాజావలి, ఉపాధ్యక్షులుగా ఎస్‌కె. మహబూబ్ బాషా ,జి. సిద్ధారెడ్డి, జి.శ్రీనివాసులు, సహాయ కార్య దర్శులుగా ఎ.వెంకటేశ్వర్లు, సయ్యద్ నూరుల్లా ఖాద్రి ,షేక్ రిషాద్, కోశాధికారిగా జెర్మియా, మరో 13 మందిని కమిటీ సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

అప్పర్‌భద్ర ప్రాజెక్టును నిలుపుదల చేయాలని ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం రూరల్

కర్ణాటకలో అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయాలని కోరుతూ ఎపి రైతు సంఘం ఆధ్వర్యంలో ఉపకలెక్టర్ కార్యాలయం ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా రైతు సంఘం పశ్చిమ ప్రకాశం జిల్లా అధ్యక్షుడు గాలి వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం తన రాజకీయ స్వార్థం కోసం అప్పర్ భద్ర ప్రాజెక్టు రూ.5, 300 కోట్లు కేటాయించి ప్రాజెక్టును నిర్మించేందుకు ప్రయత్నిస్తున్నట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు నిర్మాణం జరిగితే శ్రీశైలం ప్రాజెక్టులో పూర్తిస్థాయి నీటిమట్టం 850 అడుగులు మేర నీరు ఉంటేనే తప్ప పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టుకు నీరు అందదని ఆవేదన వ్యక్తం చేశారు. దీంతో నాలుగు లక్షల ఎకరాలకు సాగు నీరు ప్రశ్నార్థకంగా మారుతుందన్నారు. ఈ పాటికే శ్రీ పూల సుబ్బయ్య వెలిగొండ ప్రాజెక్టు నిర్మాణానికి ప్రభుత్వాలు రూ.6,500 కోట్లు ఖర్చు చేసినట్లు తెలిపారు. అప్పర్‌భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని నిలుపుదల చేయకపోతే వెలిగొండ ప్రాజెక్టుకు పెద్ద ఎత్తున నష్టం వాటిలే ప్రమాదం ఉందన్నారు. వెంటనే రాష్ట్ర ప్రభుత్వం స్పందించి అప్పర్ భద్ర ప్రాజెక్టు నిర్మాణాన్ని అడ్డుకొని పశ్చిమం ప్రాంత ప్రజల ప్రయోజనాలను కాపాడాలని ఆయన కోరారు. రాష్ట్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని అప్పర్ భద్ర ప్రాజెక్ట్ నిర్మాణాన్ని నిలుపుదల చేసి పశ్చిమ ప్రాంత ప్రజలను ఆదుకోవాలని ఆయన కోరారు అనంతరంఉప కలెక్టర్ సేతు మాధవన్‌కు వినతి పత్రం అందజేశారు ఈ కార్యక్రమంలో రైతు సంఘం నాయకులు కొమ్ము డేవిడ్, బొగ్గు రామిరెడ్డి, కె.వెంకటేశ్వర్లు, గంగిరెడ్డి రాజశేఖర్ రెడ్డి, వై.ప్రసాద్, కె.యూసోబు, బి.గణేష్ రెడ్డి, పోరెడ్డి రంగారెడ్డి, పోసాని వెంకటయ్య, జివి. గురువారెడ్డి, షేక్ నబిరసూల్, లేళ్ళ పేరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఉప కలెక్టర్ సేతు మాధన్‌తో మాట్లాడుతున్న నాయకులు

ఘనంగా మాతృభాషా దినోత్సవం

ప్రజాశక్తి-పిసిపల్లి

స్థానిక ఉన్నత పాఠశాలలో మాతృదినోత్సవ వేడుకలను మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కె.శ్రీనివాసులు మాట్లాడుతూ ప్రపంచంలో ఏ ప్రాణి తన మాతృభాషను మర్చిపోవడం లేదని తెలిపారు. మనం కూడా మాతృ భాషను కాపాడుకోవడానికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు ఉపాధ్యాయులు జివి.మాల్యాద్రి, ఎం. నరసింహ రావు, బాబూరావు, ఏసుబాబు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు. **పొదిలి :** ప్రతి ఒక్కరూ తమ మాతృభాషను నేర్చుకోవడం ద్వారా భవిష్యత్తులో రాణిస్తారని ఎంఇఒ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. మాతృ భాష దినోత్సవం సందర్భంగా హాబీబుల్లా స్వచ్చంద సేవా సంస్థ చైర్మన్, వ్యవస్థాపకులు ఎ.కరీముల్లా బేగ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ప్రతిభ పరీక్ష నిర్వహించారు. పోటీలలో ప్రతిభ కనబరచిన విద్యార్థులకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు పద్మావతి, నూర్ మసీద్ మరియు మదర్సా అధ్యక్షులు రబ్బానీ మౌలానా, ఉర్దూ పాఠశాల ప్రధానోపాధ్యాయుడు అమరుల్లా ఖాన్, ఉపాధ్యాయురాలు మొగల్ షబ్రన్నీసా బేగం తదితరులు పాల్గొన్నారు.

మెడికల్ కిట్లు అందజేస్తున్న అన్న పూర్ణ

మెడికల్ కిట్లు అందజేత

ప్రజాశక్తి-కొండపి

మండల పరిధిలోని ఉపాధి హామీ పథకం ఫీల్డ్ అసిస్టెంట్లకు మండల ప్రత్యేక అధికారి అన్నపూర్ణ చేతుల మీదుగా మంగళవారం మెడికల్ కిట్లు అందజేశారు. ఈ సందర్భంగా అన్నపూర్ణ మాట్లాడుతూ ఉపాధి పనులు సంక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాల్సిన బాధ్యత ఫీల్ట్ అసిస్టెంట్లపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ బ్రహ్మయ్య , ఎపిఒ మహాలక్ష్మి, ఫీల్డ్ అస్టిసెంట్లు పాల్గొన్నారు.

ఆక్రమణకు గురైన జడ్‌పి స్థలం ఇదే

భూ ఆక్రమణపై నేడు సర్వే

ప్రజాశక్తి-పొన్నలూరు

పొన్నలూరు గ్రామ సర్వే నెంబర్ 265, 266లోని జిల్లా పరిషత్‌కు చెందిన భూమిని కొంతమంది వ్యక్తులు ఆక్రమించి ఇంటి నిర్మాణాలు చేపట్టారు. ఈ విషయం గురించి జనసేన పార్టీ అధ్యక్షుడు కనపర్తి మనోజ్‌కుమార్, సామాజిక కార్యకర్త షేక్ హుస్సేన్ ఇటీవల జిల్లా కలెక్టర్ దష్టికి తీసుకువెళ్లారు. స్పందించిన కలెక్టర్ ఆక్రమణలను పరిశీలించి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. అందులో భాగంగా జిల్లా అధికార యంత్రాంగం ఈనెల 22, 23 తేదీల్లో సర్వే చేపట్టనున్నారు. జిల్లా పరిషత్ భూమిని ఆక్రమించి అమ్మినవారు, కొన్నవారిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కనపర్తి మనోజ్ కుమార్, హుస్సేన్ కోరుతున్నారు.

తపాలా ఉద్యోగుల ధర్నా

ప్రజాశక్తి-మార్కాపురం

తపాలా శాఖ అధికారులకు టార్గెట్లు విధించి సిబ్బందిని వేధిస్తున్నారని, ఈ పద్ధతి సరైనది కాదని తపాలా ఉద్యోగులు ఆందోళన చేపట్టారు. స్థానిక హెడ్ పోస్టాఫీస్ వద్ద ఎపి తపాలా ఉద్యోగ సంఘాల సంయుక్త కమిటీ పిలుపు మేరకు మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా తపాలా శాఖ ఉద్యోగుల సంఘాల నాయకులు మాట్లాడారు. అధికారులు ఆచరణలో సాధ్యం కాని టార్గెట్లను విధించారన్నారు. బలవంతపు టార్గెట్లను నిలిపివేయాలని డిమాండ్ చేశారు. టార్గెట్ అంటే మానసికంగా దాడి చేయడమే అన్నారు. అధికారుల తీరుకు నిరసనగా ఈ నెల 24న వరకూ రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. అప్పటికీ పద్ధతి మార్చుకోకపోతే ఉద్యమాన్ని తీవ్రతరం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తపాలా ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎన్.రమణారెడ్డి, రాష్ట్ర అడ్వైజర్ కమిటీ సభ్యులు, డివిజన్ అధ్యక్షులు సయ్యద్ సుభానీ, పి-3 డివిజన్ కార్యదర్శి ఎం.శశిధరరరెడ్డి, అసిస్టెంట్ సెక్రటరీ పి.హర్షద్‌ఖాన్, పి-4 డివిజన్ సెక్రటరీ ఐ. శంకర్‌ప్రసాద్, జిడిఎస్ డివిజన్ కార్యదర్శులు డి.నారాయణరెడ్డి, వి.మణికుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధర్నా నిర్వహిస్తున్న పోస్టల్ ఉద్యోగులు

వైసిపి అరాచకాలు పెరిగిపోతున్నాయి

టిడిపి కార్యాలయంపై దాడులకు ఆపార్టీ నేతల ఖండన

ప్రజాశక్తి -కనిగిరి

రాష్ట్రంలో వైసిపి అరాచకాలకు హద్దు అదుపు లేకుండా పోతుందని టిడిపి కనిగిరి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి విమర్శించారు. గన్నవరంలో టిడిపి కార్యాలయంపై వైసిపి మూకల దాడిని ఖండిస్తూ కనిగిరి అమరావతి గ్రౌండ్‌లో మంగళవారం విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ప్రజాసమస్యలపై మాట్లాడాల్సింది పోయి వ్యక్తిగత దూషణలకు,దాడులకు పాల్పడటం దుర్మార్గమని తెలిపారు. వైసిపి అరాచకాలపై తక్షణమే గవర్నర్ జోక్యం చేసుకుని బాధ్యులపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ సమావేశంలో టిడిపి నాయకులు రాచమళ్ల శ్రీనివాసరెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, ముచ్చుమారి చెంచిరెడ్డి, షేక్ ఫిరోజ్ పాల్గొన్నారు. **వెలిగండ్ల :** రాష్ట్రంలో శాంతిభద్రతలు కరువయ్యాయని, నెలకు ఒకసారి వైసిపి నాయకులు అరాచకాలు సష్టిస్తూ రాష్ట్రాన్ని రావణకాష్టంలా మార్చుతున్నారని టిడిపి మండలఅధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంకటరెడ్డి మాట్లాడారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకులు సోమవారం దాడి చేసి ఫర్నిచర్ ధ్వంసం చేసి, కారుకు నిప్పు పెట్టి, టిడిపి కార్యకర్తలపై దౌర్జన్యం చేసిన ఘటన చూస్తుంటే రాష్ట్రంలో ప్రజాస్వామ్యం ఖునీ అయినట్టు కనిపిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగు రైతు అధ్యక్షుడు కేలం ఇంద్రభూపాల్‌రెడ్డి, టిడిపి మండల ఉపాధ్యక్షుడు బొప్పరాజు లక్ష్మీనారాయణ, ప్రధాన కార్యదర్శి కారంపూడి వెంకటేశ్వర్లు, టిడిపి నాయకులు మోటాటి సుబ్బారెడ్డి, బొబ్బ నాగభూపాల్‌రెడ్డి, గుంటక జయరామిరెడ్డి, పోకల పుల్లారెడ్డి, చందా కాశిరెడ్డి, వాలిచర్ల శ్రీను,పందెం రవి, రాయల మాల్యాద్రి, మాలకొండ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. **కొండపి :** వైసిపి నాయకులు కొడాలినాని, వల్లభనేని వంశీకి రాజకీయ భిక్ష పెట్టింది చంద్రబాబు నాయుడేనని టిడిపి దాసరి సాధికారి సమితి ఒంగోలు పార్లమెంట్ కన్వీనర్ మునగల జాను తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గన్నవరం టిడిపి కార్యాలయంపై దాడులకు పాల్పడం మంచి పద్ధతి కాదన్నారు. **మార్కాపురం :** వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రాబోతోందని, టిడిపి నాయకులపై, కార్యాలయాలపై దాడులు కొనసాగిస్తే ప్రతీకారం తీర్చుకోవడం ఖాయమని టిడిపి నేతలు హెచ్చరించారు. స్థానిక టిడిపి కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో టిడిపి రాష్ట్ర వాణిజ్య విభాగం ప్రధాన కార్యదర్శి వక్కలగడ్డ మల్లికార్జునరావు, ఒంగోలు పార్లమెంటు ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి వెంకటసత్యనారాయణ, టిడిపి పట్టణ అధ్యక్షుడు షేక్ మౌలాలి, పట్టణ ప్రధాన కార్యదర్శి కొప్పుల శ్రీనివాసులు, టిడిపి రాష్ట్ర నాయకులు డి.మస్తానయ్య మాట్లాడారు. గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీ నందమూరి కుటుంబంలోని మమహిళలను కించపరిచేలా ఇటీవల మాట్లాడారన్నారు. ఆయన ప్రోత్సాహంతో టిడిపి కార్యాలయంపై దాడులు జరిగాయని ఆరోపించారు. . **బేస్తవారిపేట :** ఓటమి భయంతోనే వైసిపి నాయకులు టిడిపి కార్యాలయాలపై, నాయకులపై దాడులకు పాల్పడుతున్నారని టిడిపి గిద్దలూరు నియోజకవర్గ ఇన్‌ఛార్జి, మాజీ ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి తెలిపారు. స్థానిక టిడిపి కార్యాలయంలో మండల స్థాయి టిడిపి నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అశోక్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో జగన్ రెడ్డి రౌడీ పాలన కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షుడు సోరెడ్డి మోహన్ రెడ్డి, నాయకులు పూనూరు భూపాల్ రెడ్డి, పట్టణ అధ్యక్షుడు దూదేకుల సైదులు, మండల ప్రధాన కార్యదర్శి గుంటిక నరసింహ యాదవ్, ముప్పూరి రాము, పూనూరు జగన్మోహన్ రెడ్డి, సర్పంచులు చింత దేవ భూషణం, రామలింగారెడ్డి, గాజుల విశ్వనాథం తదితరులు పాల్గొన్నారు. **సిఎస్.పురం :** గన్నవరంలో టిడిపి కార్యాలయంపై వైసిపి నాయకుల దాడి అమానుషమని టిడిపి మండల అధ్యక్షుడు బి.వెంగయ్య తెలిపారు. స్థానిక కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో వెంగయ్య మాట్లాడారు. వైసిపి పాలనలో ప్రజలకు రక్షణ లేకుండా పోయిందన్నారు. గన్నవరంలో వైసిపి కర్రలతో, రాడ్లతో దాడి చేయడం, కార్లు తగలబెట్టడం లాంటి దుర్మార్గపు చర్యలకు పాల్పడటం సిగ్గుచేటన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎన్‌సి.మాలకొండయ్య, షేక్ అబ్దుల్లా, జె.లక్ష్మి, పి.రవికుమార్, కె.వెంకటకొండయ్య, కోటిరెడ్డి, షాను, రామకష్ణం రాజు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే ఉగ్ర నరసింహారెడ్డి

పొదిలిలో మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి

రెడ్ బుక్ అధ్యయనం.. సమాజ మార్పునకు సాధనం

శ్రీశ్రీ మహాప్రస్థానం కవితలపై విశ్లేషణ

ప్రజాశక్తి-బాపట్ల

కారల్ మార్క్స్, ఫెడరిక్ ఏంగిల్స్ కమ్యూనిస్టు ప్రణాళిక పుస్తకాన్ని ఆవిష్కరించిన 1848 ఫిబ్రవరి 21న రెడ్ బుక్ డేగా పరిగణిస్తున్నట్లు సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు టి కృష్ణమోహన్ అన్నారు. మంగళవారం రెడ్ బుక్ డే సందర్భంగా బాపట్ల పుచ్చలపల్లి సుందరయ్య ప్రజా సంఘాల కార్యాలయంలో ప్రజా సంఘాల నాయకులు నిర్వహించిన రెడ్ బుక్ డేను సిపిఎం సీనియర్ నాయకులు నూతలపాటి కోటేశ్వరరావు ప్రారంభించారు. కృష్ణమోహన్ మాట్లాడుతూ రెడ్ బుక్స్ అధ్యయనం సమాజ మార్పునకు సాధనమని అన్నారు.

శ్రీశ్రీ రచించిన మహాప్రస్థానంలో..

సమాజంలో జరుగుతున్న దోపిడీని, సామాజిక రుగ్మతను కళ్ళకు కట్టినట్టుగా చూపించారని పేర్కొన్నారు. కేంద్రంలోని బిజెపి కులమతాలను రెచ్చగొట్టి ప్రజల మధ్య చిచ్చు పెడుతోంది. కార్మికవర్గం బిజెపి ఉచ్చులో చిక్కుకోకుండా కులమతాలకు అతీతంగా అందరూ కలిసి ఐక్యంగా పోరాడితే సమస్యలు పరిష్కారం అవుతాయని అన్నారు. ఈ సందర్భంగా మ్యాజిక్ ప్రోగ్రాం చేసి చూపించారు. పుస్తకాలు చదవడం ద్వారా అనేక విషయాలను తెలుసుకునేందుకు వీలవుతుందని అన్నారు. అధ్యయనం సమాజ మార్పునకు ఒక సాధనమని, పరిజ్ఞానాన్ని పెంచుకోవడానికి వీలవుతుందని అన్నారు. కార్యక్రమంలో ఎం ఆర్య, టి సుభాషిణి, షేక్ మహబూబ్ సుభాని పాల్గొన్నారు.

సంతనూతలపాడులో మాట్లాడుతున్న ఎవి పుల్లారావు

సంతనూతలపాడు రూరల్: సమాజంలో దోపిడీకి గురవుతున్న రైతులు కార్మికులు శ్రమజీవులు పేదల గురించి వారి బాధల గురించి సాహిత్య రూపంలో సమాజం ముందుకు తీసుకొచ్చిన వ్యక్తి మహాకవి శ్రీశ్రీ అని సిపిఎం సీనియర్ నాయకులు ఏవి పుల్లారావు పేర్కొన్నారు. రెడ్ బుక్ డే సందర్భంగా స్థానిక సుందరయ్య భవన్‌లో మంగళవారం సంతనూతలపాడు నియోజకవర్గ కమిటీ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని శ్రీశ్రీ మహాప్రస్థానం గురించి వివరించారు. పుల్లారావు మాట్లాడుతూ శ్రీశ్రీ అభ్యుదయ సాహిత్యం సమాజం ముందుకు వచ్చేనాటికి రాజులు, రాణులు, దోపిడీదారులు, మనువాదుల గురించిన సాహిత్యమే ప్రధానంగా ఉండేదని, సమాజంలో సాహిత్యం అంటే అదేనని నమ్మించారన్నారు. కారల్ మార్క్స్ చెప్పిన దోపిడీ రహిత సమాజం సోవియట్ రష్యాలో విజయవంతం అయిన విషయాన్ని ప్రజలందరూ ఆలోచించాలని ఆ వైపు చూడాలని శ్రీశ్రీ తన సాహిత్యం ద్వారా ప్రజల్లోకి తీసుకొచ్చారన్నారు. శ్రీశ్రీ సాహిత్యం ఇప్పటికీ నిత్య నూతన యవ్వనంగా ఉంటుందని సమాజంలో జరుగుతున్న దోపిడీ పరిస్థితులను వివరిస్తుందన్నారు. సమావేశానికి సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు జే జయంతిబాబు అధ్యక్షులు వహించగా సమావేశంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఎస్కే మాబు, జిల్లా కమిటీ సభ్యులు కాలం సుబ్బారావు పూసపాటి వెంకటరావు, బంకా సుబ్బారావు, సీనియర్ నాయకులు పమిడి వెంకట్రావు, నెరుసుల వెంకటేశ్వర్లు, ఉబ్బా ఆదిలక్ష్మి, కిలారి పెద్దబ్బాయి, షేక్ మస్తాన్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్‌ఐవి బాధితులకు ప్రభుత్వ పథకాలు వారికి అందేలా చర్యలు తీసుకోవాలని మాట్లాడుతున్న మున్సిపల్ కమిషనర్ పేర్ల రవికుమార్, ఎల్ పుట్టి ఐ, మేదరమెట్ల ప్రాజెక్టు, డైరెక్టర్ బివి సాగర్

హెచ్‌ఐవి బాధితుల పట్ల వివక్ష తగదు

ప్రజాశక్తి-అద్దంకి

హెచ్‌ఐవి బాధితుల పట్ల వివక్ష చూపకూడదని, అర్హులైన, నిరాదరణ గురైన మహిళలకు ప్రభుత్వ పథకాలు అందే విధంగా తన వంతు కృషి చేస్తానని అద్దంకి మున్సిపల్ కమిషనర్ తేళ్ల రవికుమార్ పేర్కొన్నారు. మంగళవారం ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్ర మండలి హెల్ప్ టిఐ మేదరమెట్ల ప్రాజెక్టు డైరెక్టర్ బివి సాగర్ తన సిబ్బందితో అద్దంకి కమిషనర్‌ను కలిసి నిరాదరణకు గురై నిరుపేద కుటుంబంలో ఉన్న ఒంటరి మహిళలకు ప్రభుత్వ పథకాలకు అర్హులైన మహిళలకు రేషన్ కార్డులు, ఇళ్ల స్థలాలు ప్రభుత్వం నుంచే వివిధ పథకాలను వారికి చేరు అయ్యేవిధంగా కృషి చేయాలని కోరారు. నగర కార్పొరేషన్‌లో ఉన్న అన్ని పాఠశాలల్లో బాల్య వివాహాల వల్ల కలిగే నష్టాలు, బాలలు, మహిళల అక్రమ రవాణా నిర్మూలనకు చేయవలసిన కృషి, బాలల కోసం ఏర్పర్చిన చట్టాలపై అవగాహన కార్యక్రమాలు విస్తతంగా ఏర్పాటు చేయాలని కోరారు. హెచ్‌ఐవి బాధితులకు ప్రభుత్వం నుంచి పెన్షన్ అందించే విధంగా కృషి చేయాలని నగర కమిషనర్‌ను కోరారు. ఈ కార్యక్రమంలో హెల్ప్ టిఐ అద్దంకి అవుట్ రిచ్ వర్కర్ కరుణ, పీర్ ఎడ్యుకేటర్లు పి మల్లేశ్వరి, శివ పార్వతి, పార్వతి, రాధా పాల్గొన్నారు.

మాట్లాడుతున్న బిసి నాయకులు రవికుమార్

ఎన్నికల హామీలు నెరవేర్చని సిఎం జగన్

ప్రజాశక్తి-బాపట్ల: బీసీ కులాల రాజకీయ ఆర్థిక విద్య అభ్యున్నతికి రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలు నెరవేర్చాలని బీసీ సంక్షేమ సంఘం బాపట్ల జిల్లా ప్రధాన కార్యదర్శి బాపట్ల రవికుమార్ అన్నారు. మంగళవారం బాపట్ల పట్టణం నరాల శెట్టిపాలెంలో ప్రముఖ న్యాయవాది అంగలకుదురు టి నటరాజన్ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో రవికుమార్ మాట్లాడారు. 18 ఎమ్మెల్సీ స్థానాల్లో 11 ఎమ్మెల్సీ సీట్లు బీసీలకు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నప్పటికీ, కొన్ని బిసి కులాలకు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడాన్ని వ్యతిరేకిస్తున్నామన్నారు. రజక, శాలివాహన, నాయీ బ్రాహ్మణ, విశ్వబ్రాహ్మణులకు ఎమ్మెల్సీ సీట్లు కేటాయిస్తానని, పాదయాత్రలో ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ నెరవేర్చకపోవడం బాధాకరమని అన్నారు. గత ప్రభుత్వానికి బీసీల పట్ల సరైన ప్రణాళిక లేకపోవడం వల్లే 2019 ఎన్నికల్లో బీసీలు జగన్మోహన్ రెడ్డి వెంట నిలిచారన్నారు. వైసీపీ ప్రభుత్వంలో కార్పొరేషన్లు ఏర్పాటు చేసి, ఆయా కార్పొరేషన్ల విధి నిర్వహణకు కావలసిన కనీస సౌకర్యాలు కల్పించకపోవడంపట్ల ప్రభుత్వ తీరును ఆయన తీవ్ర స్థాయిలో విమర్శించారు. కార్యక్రమంలో జిల్లా గౌరవ అధ్యక్షులు మద్దిబోయిన తాతయ్య, న్యాయ సలహాదారుడు అంగలకుదురు టి నటరాజన్, కార్యదర్శి మారం రవికుమార్, బాపట్ల నియోజకవర్గం అధ్యక్షులు పిన్నిబోయిన వెంకటేశ్వర్లు, యువజన విభాగం నియోజవర్గ అధ్యక్షుడు ఎన్ఎస్‌పి రాజు, మద్దసాని శ్రీను పాల్గొన్నారు.

విద్యార్థులను తీర్చిదిద్దడమే 'సిఇసి' లక్ష్యం: ప్రిన్సిపల్

ప్రజాశక్తి-చీరాల

బిట్ ల్యాబ్స్ సాఫ్ట్‌వేర్ కంపెనీ, బెంగుళూరు ఆధ్వర్యంలో కంపెనీ హెచ్‌ఆర్ ప్రతినిధులు రాకేష్ బృందం ఆధ్వర్యంలో జరిగిన ఎంపిక ప్రక్రియలో రాత పరీక్ష, సాంకేతికత పరీక్షల్లో చీరాల ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణ ఎంపికల్లో 22 మంది విద్యార్థులు ఎంపిక అయ్యినట్లు కళాశాల ప్రిన్సిపాల్ రవికుమార్ అన్నారు. గత రెండు రోజులుగా జరుగుతున్న ప్రాంగణ ఎంపికలు మంగళవారంతో ముగిశాయి. బీటెక్ నాలుగో సంవత్సరం చదువుతున్న ఇసి, ట్రిపుల్ ఈ, సిఎస్ఇ, విద్యార్థులు 70 మంది హాజరయ్యారు. ఎంపికైన విద్యార్థులకు కళాశాల, కంపెనీ ప్రతినిధులు నియామకపు పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా కళాశాలలో జరిగిన అభినందన కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర్ పి రవికుమార్ మాట్లాడుతూ ప్రాంగణ ఎంపికల్లో వరుసగా పెద్ద సంఖ్యలో తమ కళాశాల విద్యార్థులు ఉద్యోగాలు సాధించటం హర్షణీయమన్నారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఉద్యోగాలను సులువుగా దక్కించుకోవాలంటే సాంకేతిక నైపుణ్యంతో పాటు నాయకత్వ లక్షణాలు వంటి అంశాలలో మెరుగైన ప్రతిభ చూపాలన్నారు. దీనికోసం మేనేజ్మెంట్ సహకారంతో ప్రత్యేక విభాగాన్ని ఏర్పాటు చేసి శిక్షణ ఇస్తున్నట్లు తెలిపారు. దీని వలన విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధిస్తున్నారని కష్టపడటం ఒకటే దానికి మార్గమని స్పష్టం చేశారు. ఎంపికైన విద్యార్థులకు ఒక్కొక్కరికి రూ.3.5 లక్షల ప్యాకేజీ వస్తుందని తెలిపారు. ఉద్యోగాలకు ఎంపికైన వారిని యాజమాన్యం తోపాటు అధ్యాపక సిబ్బంది విద్యార్థులుకు అభినందించారు. కార్యక్రమంలో ప్లేస్మెంట్ ఆఫీసర్ బాజీ షాహిద్, హెచ్ఓడిలు డాక్టర్ షేక్ బషీరా, డాక్టర్ సౌజన్య, పద్మావతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రాంగణ ఎంపికల్లో 22 మంది ఎంపిక

ప్రాంగణ ఎపికలో ప్రతిభ చూపిన సిఇసి కళాశాల విద్యార్థులు

ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం

ప్రజాశక్తి-రేపల్లె

రేపల్లె పురపాలక సంఘ పరిధిలో గల ఓటర్లు తమ యొక్క ఓటర్ ఐడీకి తప్పనిసరిగా ఆధార్ అనుసంధానం చేసుకోవాలని మున్సిపల్ కమిషనర్ విజయ సారథి అన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ కౌన్సిల్ హాల్ నందు బూత్ లెవెల్ ఆఫీసర్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కమిషనర్ మాట్లాడుతూ కేంద్ర ఎన్నికల సంఘం వారి ఆదేశాల ప్రకారం ప్రతి ఒక్కరు ఓటర్ ఐడికి ఆధార్ అనుసంధానం ప్రక్రియను బిఎల్‌ఓలు నమోదు చేసుకుంటున్నారని కావున పట్టణంలోనే ప్రజలందరూ తప్పనిసరిగా నమోదు చేసుకునే అధికారులకు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ మేనేజర్ శేఖర్‌బాబు టౌన్ ప్లానింగ్ అధికారిని స్రవంతి సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

అనారోగ్యంతో ప్రిన్సిపల్ కోటేశ్వరరావు మృతి

ప్రజాశక్తి-కొండపి

ఎపిఎస్‌డబ్ల్యు రెసిడెన్షియల్ కాలేజి ప్రిన్సిపాల్ ఇసి కోటేశ్వరరావు మంగళవారం మతిచెందారు. ఈయన గత కొంతకాలంగా అనారోగ్యం కారణంగా గుంటూరు ఒమెగా కేన్సర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతిచెందారు. అంత్యక్రియలు ఈయన స్వగ్రామం జరుగుమల్లి మండలం, చింతలపాలెంలో నిర్వహించారు. ఈయన గతంలో వెలుగొండ, అర్ధవీడు కాలేజీలలో జూనియర్ లెక్చరర్‌గా, ప్రిన్సిపాల్‌గా పనిచేశారు. ఈయనకు భార్య, కుమారుడు, కుమార్తె ఉన్నారు. ఆయన మృతదేహాన్ని జిల్లాలో పలువురు ప్రిన్సిపాల్స్, సిబ్బంది సందర్శించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు.

టిడిపి కార్యాలయంపై దాడికి ఖండన

ప్రజాశక్తి-చీరాల

గన్నవరంలో తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసిపి కార్యకర్తలు చేసిన దాడిని బహుజన సమాజ్ పార్టీ తీవ్రంగా ఖండిస్తుందని ఆ పార్టీ చీరాల నియోజకవర్గ అధ్యక్షులు గొర్రెపాటి రవికుమార్ మంగళవారం ప్రకటనలో పేర్కొన్నారు. దాడి ఘటన చూస్తుంటే రాష్ట్రంలో జరుగుతున్న పరిస్థితులను చూస్తుంటే పరిపాలనను పక్కనపెట్టి ఒక పార్టీ మీద మరొక పార్టీ ప్రతిఘటన చర్యలతో నిత్యం ప్రజలను భయాందోళనకు గురి చేస్తున్నారన్నారు. రాష్ట్రాన్ని అభివృద్ధి మార్గంలో కాకుండా భావితరాల భవిష్యత్తును నాశనం చేసే విధంగా ప్రజాప్రతినిధులు సవాళ్లు విసురుకుంటూ రాష్ట్రాన్ని అల్లకల్లోలం చేస్తున్నారు అన్నారు. అయితే రాష్ట్రంలో ఉన్నటువంటి బహుజనులు కూడా ఇలాంటి దుశ్చర్యలకు పాల్పడకుండా ఉండాలి అంటే మనం ఎంపిక చేసుకున్నటువంటి ప్రజాప్రతినిధులు చట్టానికి లోబడి పాలనను కొనసాగించే వారిగా ఉండాలన్నారు. ఇలాంటి పార్టీలకు బుద్ధి చెప్పే విధంగా ప్రజలు మేల్కొనాలని బహుజన్ సమాజ్ పార్టీ తెలియజేస్తుందని, ఇలాంటి ఘటనలు మరలా జరగకుండా ఉండాలంటే పోలీస్ యంత్రాంగం రాజకీయ ఒత్తుళ్లకు గురికాకుండా తమ అధికారాన్ని దుర్వినియోగం కాకుండా కఠినమైన నిర్ణయాలు పోలీస్ యంత్రాంగం తీసుకొని ప్రజలకు చట్టాల మీద నమ్మకం ఉండే విధంగా ఉండాలని ఆయన పేర్కొన్నారు.

జూనియర్ టీమ్స్ మేనేజర్‌గా అంకమ్మచౌదరి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

నెదర్లాండ్, జర్మనీ 2023 టోర్నీలో భారతీయ జూనియర్ టీమ్స్‌కు మేనేజర్‌గా ఆంధ్రప్రదేశ్ బాడ్మింటన్ అసోసియేషన్ సెక్రటరీ పి అంకమ్మచౌదరిని బ్యాడ్మింటన్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా నియమించింది. ఈ సందర్భంగా అంకమ్మచౌదరిని ప్రకాశం బాడ్మింటన్ అసోసియేషన్ వారు అభినందించారు. అభినందించిన వారిలో కమిటీ సభ్యులు ఛైర్మన్ మురళి, ప్రెసిడెంట్ లక్ష్మణరెడ్డి, సెక్రటరీ పావులూరి విజయ్‌కృష్ణ, ట్రెజరర్ అశోక్‌రెడ్డి పాల్గొన్నారు.

నగదు, మద్యం పంపిణీ జరగకుండా

నిఘా పెంచాలి

జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ శ్రీనివాసులు

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

నగదు, మద్యం అక్రమ తరలింపులు అరికట్టడానికి మండలాల సరిహద్దులలో స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బందాల నిఘా పెంచాలని జిల్లా ఇన్‌ఛార్జి కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు ఆదేశించారు. శాసనమండలి ఎన్నికల నిర్వహణ కోసం ఏర్పాటుచేసిన ఆయా కమిటీల్లోని అధికారులతో మంగళవారం స్థానిక కలెక్టరేట్ నుంచి ఆయన వీక్షణ సమావేశం నిర్వహించారు. ఇన్‌ఛార్జి కలెక్టర్ మాట్లాడుతూ ఓటర్లను ప్రభావితం చేసే అవకాశం ఉన్నందున నగదు, మద్యం పంపిణీ జరగకుండా అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇతర ప్రాంతాల నుంచి నగదు, మద్యం ఆయా మండలాలలోకి ప్రవేశించకుండా అడ్డుకట్ట వేయాలన్నారు. అక్రమ తరలింపులు అరికట్టడానికి పోలీసులు సూచించిన రహదారుల వద్ద 24 గంటల పాటు నిఘా ఉంచేలా స్టాటిస్టికల్ సర్వేలెన్స్ బందాలు పనిచేయాల్సి ఉందన్నారు. ఆ బందాలు గుర్తించిన అంశాలను ఎప్పటికప్పుడు ఎన్నికల కంట్రోల్ రూమ్‌కి చేరవేయాలన్నారు. శాసనమండలి ఎన్నికల నామినేషన్ల ప్రక్రియ రెండు రోజుల్లో ముగుస్తున్నందున అభ్యర్థుల ప్రచారం మొదలయ్యే అవకాశం ఉందన్నారు. అభ్యర్థుల ప్రచారానికి వినియోగించే కరపత్రాలు, ఇతర సామాగ్రిని పరిశీలించాలన్నారు. కరపత్రాలు, సమావేశాలకు అనుమతులపై ప్రత్యేక పరిశీలన ఉండాలన్నారు. ఒకే ప్రాంతంలో రెండు రాజకీయ పార్టీల అభ్యర్థులు సమావేశాలు నిర్వహిస్తున్నట్లు కమిటీల దష్టికి వస్తే తక్షణమే కంట్రోల్ రూమ్‌కి సమాచారం ఇవ్వాలన్నారు. ఆ ప్రాంతంలో శాంతిభద్రతల పరిరక్షణ కోసం పోలీస్ బందాలను ఏర్పాటు చేయాలన్నారు. అనుమతి లేని లౌడ్ స్పీకర్ల వినియోగాన్ని అరికట్టాలన్నారు. ఎన్నికల ప్రవర్తనా నియమావళి పక్కాగా అమలయ్యేలా కమిటీలోని అధికారులు పర్యవేక్షించాలని చెప్పారు. ముఖ్యంగా సెక్టోరల్ ఆఫీసర్లు, ఫ్లయింగ్ స్క్వాడ్ బందాలు సమర్థంగా పనిచేయాలన్నారు. ఎన్నికల విధుల నిర్వహణపై పూర్తిస్థాయిలో శిక్షణ ఇవ్వాలన్నారు. చీరాల సహాయ రిటర్నింగ్ అధికారి, ఆర్.డి.ఓ. సరోజిని నుంచి బ్యాలెట్ బాక్సులను సంబంధిత అధికారులు రెండు రోజుల్లో తెచ్చుకోవాలన్నారు. వాటిని ఎన్నికల కోసం సిద్ధం చేసుకోవాలన్నారు. బ్యాలెట్ పత్రాల ప్రింటింగ్ కోసం అవసరమైన ప్రింటింగ్ ప్రెస్ లను గుర్తించాలన్నారు. ఎన్నికల విధి నిర్వహణలో నిర్లిప్తత ఉండరాదన్నారు. ఎన్నికల కమిషన్ ఆధీనంలో పనిచేస్తున్న విషయాలను అధికారులు గుర్తించి అప్రమత్తంగా వ్యవహరించాలన్నారు. సమావేశంలో జిల్లా రెవిన్యూ అధికారి కె.లక్ష్మీశివజ్యోతి, నోడల్ అధికారులు, వివిధ కమిటీలలోని అధికారులు, ఆయా మండలాల నుంచి మండలస్థాయి కమిటీలలోని అధికారులు పాల్గొన్నారు.

పోరాట యోధుడు 'తవనం'

- పాలేరుగా పనిచేసి.. ప్రజానాయకునిగా ఎదిగిన చెంచయ్య
- భూపోరాటాల కేంద్రంగా సాగిన జీవితం
- నేడు ఆయన తొమ్మిదో వర్ధంతి

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

సమరశీల పోరాటాలకు సిపిఎం సీనియర్ నేత, వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాత తవనం చెంచయ్య నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఆయన మరణించి నేటికి తొమ్మిదేళ్లు గడిచింది. నిస్వార్థం, నిష్కళంకం, నిరంతరం పోరాటాలు ఆయన జీవిత సారాంశం. అంటరానితనం, అవమానాలు, భూస్వాముల దౌర్జన్యాలు చిన్నతనంలో చవిచూసిన ఆయన వాటిని ఎదురించాలని ఎర్రజెండా చేతపట్టి కడ వరకూ కమ్యూనిస్టుగా కర్తవ్యం నిర్వహించారు. ఆయన నడిపిన ఉద్యమాలు, పోరాటాలు మననం చేసుకొని ఆయన ఆశయాలకు అంకితమవటమే ఆయనకు ఇచ్చే నివాళి.

ఉమ్మడి ప్రకాశం జిల్లాలోని కోరిశపాడు (ప్రస్తుతం బాపట్ల జిల్లా) మండలంలోని ప్రాసంగులపాడు తవనం చెంచయ్య స్వగ్రామం. వ్యవసాయ కార్మికులైన లింగయ్య, సుబ్బమ్మ దంపతులకు 1922లో చెంచయ్య జన్మించారు. ఆయనకు ఇద్దరు అన్నలు, ఇద్దరు అక్కలు. ప్రాథమిక విద్యలోనే చదువు మాన్పించిన తల్లిదండ్రులు ఆయనను వారి గ్రామంలోనే ఓ భూస్వామి వద్ద పాలేరుగా పంపారు. వారు తిండి పెట్టి ఏడాదికి రూ.15 జీతం ఇచ్చేవారు. ఆ కాలంలో వారి గ్రామంలో జరుగుతున్న సామాజిక అణిచివేతను, కూలి దోపిడీని, పెత్తందార్ల ఆగడాలను చూసి చెంచయ్య ఆవేదన చెందేవారు. ఆ సందర్భంలోనే గ్రామానికి చెందిన పిన్నక అయ్యావారు, మాగులూరి రాఘవులు కలిసి నందికోలు చిన్న అయ్యోరు ఇల్లును కేంద్రంగా చేసుకొని కంచర్ల రామదాసు, కాకి సుబ్బయ్య, నందికోలు పెద వెంకట సుబ్బయ్య, యడవల్లి మునలయ్య, ఇమ్మినేని వెంకట సుబ్బయ్య వంటి యువకులను సమీకరించి ఈ దౌర్జన్యాలను ఎదిరించాలనే చైతన్యాన్ని, కమ్యూనిస్టు భావజాలాన్ని నూరిపోశారు. దీంతో ప్రాసంగలపాడు పోరాటాల పురిటిగడ్డగా మారింది. చెంచయ్య అక్కడి నుంచే కమ్యూనిస్టు పార్టీ జిల్లా నేతగా, వ్యవసాయ కార్మికోద్యమ నిర్మాతగా, సంతనూతలపాడు శాసనసభ్యునిగా ఎదిగారు. తిమ్మరాజు లక్ష్మినారాయణ, మాదాల నారాయణ స్వామి సమక్షంలో 1948లో కమ్యూనిస్టు పార్టీలో సభ్యునిగా జీవితాన్ని ప్రారంభించిన చెంచయ్య, 1953లో పార్టీ ఒంగోలు తాలూకా కమిటీ సభ్యునిగా, 1959లో గుంటూరు జిల్లా కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యారు. 1955 నుంచి జిల్లా వ్యవసాయ కార్మిక సంఘంలో ప్రధాన పాత్ర పోషించారు. 1967లో కమ్యూనిస్టు ఉద్యమంలో వచ్చిన ఒడిదుడుకులకు గురైనా లావు బాలగంగాధరరావు ప్రోద్బలంలోనే 1971లో తిరిగి సిపిఎంతోనే నిలబడ్డారు. ప్రజల కోసమే ఎమ్మెల్యే పదవిని చేపట్టారు. 1952లోనూ, 1994లోనూ సంతనూతలపాడు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన కమ్యూనిస్టు విలువలకు నిలువెత్తు నిదర్శనంగా నిలిచారు. ఆ నియోజకవర్గానికే కాక జిల్లా ఉద్యమాలకు ఆ పదవిని ఆయుధంగా ఉపయోగించుకున్నారు. సాగునీరు, తాగునీరు, ఇళ్లు, ఇళ్ల పట్టాలు, గ్రామీణ రోడ్లు, డ్రైనేజీలు, గుడిసె వాసులకు పట్టాలు, విద్యుత్ వంటి మౌలిక వసతుల కోసం ప్రభుత్వంతో పోరాడి నిధులు తెచ్చేందుకు కృషి చేశారు. జిల్లాలో అనేక భూపోరాటాలు చేశారు. ఇల్లే కేంద్రంగా ఉద్యమాలు నడిచాయి. సామాజిక వివక్షకు వ్యతిరేకంగా ఆయన పోరాటాలు చేశారు. ఆయన ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కంకణబద్దులు కావాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

టిడిపి నేత నరేంద్రవర్మ హౌస్ అరెస్ట్

బయటకు వెళ్లనీయకుండా నోటీసు జారీచేసిన పోలీసులు

ప్రజాశక్తి-బాపట్ల

గన్నవరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై వైసీపీ రౌడీమూకలు దాడి చేయడాన్ని నిరసిస్తూ.. తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో ఎలాంటి నిరసన కార్యక్రమాలు చేపట్టకుండా పోలీసులు మంగళవారం తెల్లవారుజామునే బాపట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ బాధ్యులు వేగేశన నరేంద్ర వర్మకు పోలీసులు నోటీసులు అందజేసి.. హౌస్ అరెస్ట్ చేశారు. ఈ సందర్భంగా నరేంద్రవర్మ మాట్లాడుతూ సోమవారం గన్నవరంలో వైసీపీ రౌడీమూకలు తెలుగుదేశం పార్టీ కార్యాలయంపై దాడి చేస్తే పోలీసులు నిందితులను వదిలేసి.. బాధితుల మీద అక్రమ కేసులు పెట్టడం దారుణమన్నారు. ప్రజాస్వామ్య దేశంలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికీ రాజ్యాంగం కల్పించిందన్నారు. పౌర హక్కులను కాలరాయడం రాజ్యాంగ విరుద్ధమన్నారు. ప్రభుత్వం చేస్తున్న తప్పులను ఎత్తిచూపితే సరి చేసుకోవాలి గానీ ఇలా భౌతిక దాడులకు దిగడం అనైతికచర్య అన్నారు. గన్నవరం ఘటనకు బాధ్యులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

నరేంద్ర వర్మను హౌస్ అరెస్టు చేసిన పోలీసులు

మాట్లాడుతున్న కాలం సుబ్బారావు

పిడిఎఫ్ అభ్యర్థిని గెలిపించుకోవాలి

ఎపి వ్యవసాయ సహకార సొసైటీ ఉద్యోగుల తీర్మానం

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో పిడిఎఫ్ ఎమ్మెల్సీ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని ఎపి వ్యవసాయ సహకార సొసైటీ ఉద్యోగుల సంఘం విజ్ఞప్తి చేసింది. సిఐటియు జిల్లా కార్యాలయంలో మంగళవారం యూనియన్ జిల్లా అధ్యక్షుడు శంకర్ అధ్యక్షతన సమావేశం జరిగింది. ముఖ్యఅతిథిగా సిఐటియు జిల్లా అధ్యక్షుడు కాలం సుబ్బారావు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలు అమలు చేస్తున్నారని, ప్రభుత్వ రంగంను నాశనం చేసే విధానం అమలు చేస్తున్నాయన్నారు. దేశ సంపదను, ఉద్యోగ, కార్మికుల పొదుపును.. అదానీ వంటి కార్పొరేట్ కంపెనీలకి అప్పనంగా ఇస్తున్నారని, దీంతో భవిష్యత్‌లో ఉద్యోగులు, కార్మికులు తీవ్రంగా నష్టపోతారన్నారు. ఈ విధానాలను తిప్పికొట్టాలంటే ఐక్య పోరాటాలే పరిష్కారమన్నారు. రాష్ట్రంలో అధికార వైసిపి, ప్రతిపక్ష టిడిపి బిజెపికి జూనియర్ భాగస్వాములుగా ఉన్నారన్నారు. రాష్ట్రంలో జరిగే ఎమ్మెల్సీ ఎన్నికల్లో పిడిఎఫ్ అభ్యర్థి మీగడ వెంకటేశ్వరరెడ్డిని గెలిపించాలని కోరారు. సమావేశంలో యూనియన్ రాష్ట్ర నాయకులు పి.హనుమంతరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి జి.రామాంజనేయరెడ్డి, జిల్లా నాయకులు మల్లికార్జునరావు, మనోజ్‌కుమార్, శ్రీనివాసరెడ్డి, రాజేష్, శ్రీకాంత్, సిహెచ్.ప్రసాదరావు పాల్గొన్నారు.

గంజాయి కట్టడిలో నిర్లక్ష్యం వహిస్తే..

శాఖాపరమైన చర్యలు: ఎస్‌పి

ప్రజాశక్తి-బాపట్ల జిల్లా

గంజాయి రవాణాను కట్టడి చేయడంలో నిర్లక్ష్యం వహించిన పోలీసు అధికారులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్‌పి వకుల్‌జిందాల్ హెచ్చరించారు. జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయ సమావేశ హాలు నుంచి జిల్లా పోలీస్ అధికారులతో ఎస్పీ వర్చువల్ విధానంలో సమావేశం నిర్వహించారు. ఎస్‌పి మాట్లాడుతూ గంజాయి కలిగి ఉన్నా, రవాణా చేసినా, విక్రయించినా వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. గంజాయిని కట్టడి చేయడానికి పోలీస్ అధికారులు నిఘా వ్యవస్థను పటిష్టం చేసుకోవాలన్నారు. ఎవరైనా గంజాయి రవాణా చేస్తూ పట్టుబడినట్లయితే వారు ఆ గంజాయిని ఎక్కడ నుండి తీసుకువస్తున్నారు? ఎవరికి అమ్ముతున్నారు? వారి వద్దకు వచ్చి గంజాయి కొనుగోలు చేసేవారు ఎవరు? వంటి వివరాలు క్షుణ్ణంగా తెలుసుకోవాలన్నారు. గంజాయిని జిల్లాలో పూర్తిగా కట్టడి చేయాలంటే ముందు వినియోగదారులకు కూడా గంజాయి ఇతర మత్తు పదార్థాలు సేవించడం వల్ల కలిగే అనర్థాల గురించి అవగాహన కల్పించాలన్నారు. గంజాయి విక్రయించే వారు ఎక్కువగా విద్యార్థులు, యువతనే లక్ష్యంగా చేసుకొని గంజాయిని విక్రయిస్తూ ఉంటారు కనుక పాఠశాలలో, కళాశాలలో విద్యార్థులకు విస్తత అవగాహన కల్పించాలని అధికారులకు తెలిపారు. జిల్లాలో ఎవరైనా గంజాయి రవాణా చేసినా, కలిగి ఉన్నా, విక్రయించినా.. వారిని ఉపేక్షించేది లేదన్నారు. గతంలో గంజాయికి సంబంధించిన కేసులలో పట్టుబడి వారి ప్రవర్తనను మార్చుకోకుంటే.. వారిపై పీడీ చట్టం ప్రయోగించడానికి వెనుకాడబోమని జిల్లా ఎస్పీ హెచ్చరించారు. సమావేశంలో అడిషనల్ ఎస్పీ పి.మహేష్, డిసిఆర్బి డిఎస్‌పి జి.లక్ష్మయ్య, చీరాల డిఎస్పి పి.శ్రీకాంత్, బాపట్ల డిఎస్పి ఎ.శ్రీనివాసరావు, రేపల్లె డిఎస్పి టి.మురళీకష్ణ, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ బాలమురళీకృష్ణ పాల్గొన్నారు.

మాతృభాషా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న కవులు, సాహితీవేత్తలు

తెలుగు భాష పరిరక్షణ అందరి బాధ్యత

ప్రజాశక్తి-ఒంగోలు కలెక్టరేట్

అంతర్జాతీయ మాతృభాషా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రకాశం జిల్లా రచయితల సమాఖ్య ఆధ్వర్యంలో మాతృభాషా దినోత్సవ వేడుకల్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా మంగళవారం ఉదయం తెలుగు తల్లి, శ్రీకష్ణ దేవరాయలు, అన్నమయ్య విగ్రహాలను పుష్ప మాలాలంకతులను చేసి వారిని స్మరించుకున్నారు. అనంతరం మధ్యాహ్నం స్థానిక ఒంగోలు నారాయణ పబ్లిక్ స్కూల్ ఆవరణలో జరిగిన సభకు డా.నూనె అంకమ్మరావు అధ్యక్షత వహించగా, నాగభైరవ సాహిత్య పీఠం అధ్యక్షులు డా.నాగభైరవ ఆదినారాయణ, నరసం గౌరవాధ్యక్షురాలు తేళ్ల అరుణ, నారాయణ స్కూల్ నిర్వాహకులు కొల్లా సౌజన్య ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మన సంస్కృతి, సంప్రదాయాలకు, జీవన విధానానికి మూలాధారం అయిన మన మాతృభాష తెలుగును పరిరక్షించేందుకు అందరూ బాధ్యతగా గుర్తించాల్సిన అవసరం ఉందన్నారు. తదుపరి వ్యాసరచన పోటీల్లో విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ వేడుకల్లో భాగంగా తెలుగు భాషకు నిరంతరం కృషి చేస్తున్న నరసం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు సింహాద్రి జ్యోతిర్మయి, గుంటూరు సత్యనారాయణలను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో మిడసల మల్లికార్జునరావు, కనమాల రాఘవులు, పి.గోవర్ధన్‌రెడ్డి, ఒరుగంటి ప్రసాద్, ఆంజనేయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొనగా కె.హాసిని, యం.దీపిక తెలుగు తల్లులుగా, జి.శరణ్‌తేజ్, గిడుగు రామ్మూర్తి పంతులుగా, యం.లక్ష్మీనివాస్, కందుకూరి వీరేశలింగం వేషధారణలతో అలరించారు.